



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 6, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




2లో

తెలంగాణ భవన్‌కు

## నేడు కేసీఆర్

కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ఉమ్మడి జిల్లాల నేతలతో భేటీ

## విపక్షాల కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నా: ప్రధాని మోదీ



2లో



2లో

## నేటి నుంచి శ్రీశైలం, సాగర్‌లో ఎన్డీఎస్‌ఏ తనిఖీలు

# తెలంగాణ నుంచి పోటీ చేయండి

**సోనియాగాంధీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి**

**పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టీకరణ**

**రాష్ట్రంలో మరో రెండు గ్యారంటీలు అమలు చేయనున్నట్లు వెల్లడి..**

**ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలపై రాహుల్‌కు వివరణ**



న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాం దీకి ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇప్పటికే పీసీసీ తీర్మానించిన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సోనియాను తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నందున రాష్ట్రం నుంచి పోటీ చేయా ల్సిందిగా కోరుతున్నట్లు చెప్పారు. కాగా దీనిపై సరైన సమ యంలో నిర్ణయం తీసుకుంటానని సోనియా.. రేవంత్‌కు చెప్పా రు. సోమ వారం ఢిల్లీలోని సోనియా అధికారిక నివాసం 10, జన్ పథ్‌లో.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఆమెతో సమావేశమ య్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీల గురించి సోనియా గాంధీకి రేవంత్ వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15 లక్షలకు పెంపు అమలు చేస్తున్నామని తెలిపారు. తాజాగా రూ.500కే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచిత సరఫరా అమలుకు నిర్ణయం తీసుకు న్నామని చెప్పారు. రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయి ంచామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నామని రేవం త్‌రెడ్డి చెప్పారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈ మేరకు ఇప్పటికే అన్ని రకాల సన్నాహాలు పూర్తి చేసినట్లు తెలిపారు.

ప్రతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వాటిపై పూర్తిస్థాయిలో కసరత్తు అనంతరం బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. భట్టి, పొంగులేటితో కలిసి జార?ండ్ వెళ్లిన సీఎం రాజధాని రాంచీలో రాహుల్‌ను కలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేస్తున్న రెండు గ్యారంటీల గురించి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరును కూడా వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావల్సిన రూ.1,800 కోట్ల గ్రాంటు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయనతో భేటీ అయిన రేవంత్.. హైదరాబాద్‌లో మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని కోరారు. ప్రపంచ బ్యాంకు ఎయిడ్ విడుదలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు అవసరమైన నిధులు ఇవ్వాలని, వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల్లో తమ ప్రభుత్వం తీసుకురానున్న సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని సీఎం కోరారు.



# శాశ్వత నష్టం చేసిందే బీఆర్ఎస్!

### తెలంగాణకు, ఇక్కడి రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది: మంత్రి ఉత్తమ్ ఫైర్

హైదరాబాద్: తెలంగాణ రాష్టానికి, రైతులకు శాశ్వత నష్టాన్ని చేకూర్చినది బీఆర్ఎస్ సర్కారేనని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట విభజన తర్వాత 2015 నుంచి 2019 వరకు ఏటా ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల కృష్ణాజలాల పంపిణీకి బీఆర్ఎస్ సర్కారు అంగీకరించిందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో కంటే తెలంగాణ ఏర్పాటయ్యాకే కృష్ణాజలాల విషయంలో ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. సోమవారం ఉత్తమ్ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కృష్ణాబోర్డుకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించిందంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఖండించారు.




2లో

# విషయం లేకనే వితండ వాదం

సీఎం రేవంత్‌కు ప్రాజెక్టులపై సబ్జెక్ట్ లేక గాయిగత్తర చేస్తున్నారు: హరీశ్

## ప్రభుత్వాన్ని దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు ఏలూరు జిల్లా చింతలపూడిలో 'రా కదలిరా' సభలో వాడీవేడిగా ప్రసంగించారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మిమ్మల్ని భరించే పరిస్థితిలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. "నువ్వు దిగిపోతే దిగిపోయావు... మా తమ్ముళ్ల పరిస్థితి ఏంటి? వాళ్ల ఉద్యోగాల పరిస్థితి ఏంటి? వాళ్ల జీవితాలు నాశనం చేశావు. రూ.12 లక్షల కోట్ల అప్పు చేశావు. అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించావు. మళ్లీ ఇటుక ఇటుక పేర్చుకుంటూ ఆంధ్ర రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. మళ్లీ ఈ రాష్టంలో వెలుగులు నింపుతాం. ఆ శక్తి మనకు ఉంది" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.



# ఉప్పల ఉన్నోడు కాదు - పేదవారికి ఆపద వస్తే ఆర్థిక సహాయంలో ముందుంటాడు

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నా గాడ్ ఫాదర్**

**నేను చేసే సేవా కార్యక్రమాలకు అతనే నా ఇన్స్పిరేషన్.**

**ఉప్పల లింగస్వామి తో "వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్" గణేష్ సాగర్ ముఖాముఖి**











నేటి రాజకీయాల్లో సాధరణ నాయకుడిగా, హంగు ,ఆర్భాటాలు లేని వ్యక్తిగా ప్రేమతో కూడిన వరసలతో ప్రతి ఒక్కరిని పలకరించే గొప్ప గుణమున్న వ్యక్తిగా, ఉప్పల లింగస్వామి పుట్టినరోజు సందర్భంగా "వార్త మిర్రర్ "ప్రత్యేక ఇంటర్వ్యూలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో మనసు విప్పి మాట్లాడిన విషయాలు మీ ముందుకు. తీసుకువచ్చింది "వార్తా మిర్రర్ " ముందుగా సాయం లింగస్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ( 1) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా ,పేరు ఉన్న మీరు నియోజకవర్గస్థాయి నారాయణపూర్, మండల స్థాయి పదవుల అవకాశం ఇస్తానన్న నారాయణపూర్ నే, ఇన్చార్జిగా ఎందుకు ఎంచుకుంటారు, నేను నా గ్రామ ప్రజలకు సేవ చేయాలని మొదటినుంచి నా లక్ష్యం రాజకీయాల్లో ఏ స్థాయి పదవులు వచ్చినా, నేను ఏనాడో ఒప్పుకోలేదు ఏ లక్ష్యంలో అయినా నారాయణపూర్ ఇన్చార్జిగా ఉంటానని చెప్పి ,ఊరి కోసమే పని చేస్తున్నా అలా చేశాను కాబట్టి ఈ ఐదు సంవత్సరాలలో ఈ గ్రామ లోని ప్రతి సమస్యలు తెలుసుకోగలిగిన , గ్రామానికి ఏమి సమకూర్చాలో పతి విషయం నా దృష్టిలో ఉంది గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలో కూడా నాకు ఆ అవగాహన ఉంది. (2) గ్రామ ప్రజలు నీకు అవకాశం ఇస్తే ఇన్ని సంవత్సరాల్లో జరగని అభివృద్ధి మీరు ఎలా చేయగలుగుతారు. ! లింగస్వామి, ముఖ్యంగా గ్రామంలో వ్యాపారం, వ్యవసాయం, చేతి కుల వృత్తుల వారు, స్వయం ఉపాధితో జీవించేవారిని, అభివృద్ధిలోకి తీసుకురావడం, పెద్ద పనేమీ కాదు, గ్రామం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ,యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలి ,ప్రభుత్వ పాఠశాలలన్ని బలోపేతం చేయాలి, గ్రామంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు లభించేలా, చూసుకోవాలి గ్రామ గ్రంథాలయాన్ని మెరుగుపరచాలి ,పాఠశాల విద్య నుంచి విద్యార్థిని విద్యార్థులకు క్రీడాస్థలాలని ,కల్పించాలి గ్రామంలో 30 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయసుగల ప్రజలు "బి.పి తో షుగర్ తో శారీరక సమస్యలతో ఇబ్బంది పడడం చూస్తున్నాము, గ్రామంలో ఒక్క పెద్ద వ్యాయాంశాల, జిమ్ ఏర్పాటు చేయాలి ఇలా ప్రజలకు ఏ అవసరముందో అవన్నీ చేస్తే గ్రామం బలపడినట్టే గతంలో వీటిపై ఎవరు దృష్టి సాధించలేదు ,అదే బాధాకరం అని అన్నారు, ఉప్పల లింగస్వామి (3) గ్రామ సేవలో వేలకోట్లు వెనకేసుకున్న నాయకులు , కోట్ల వ్యాపారం చేసే, ఎన్నో పరిశ్రమలు నడుపుతున్న వాళ్లు చేయలేని ఆర్థిక సహాయం నువ్వు ఎలా అందిస్తున్నావు. ఎందుకు చేస్తున్నావ్! ఉప్పల లింగస్వామి. ముఖ్యంగా నేను నా గాడ్ ఫాదర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అడుగుజాడల్లో నడిచే వ్యక్తిని ఆయన చేసే ఎన్నో సేవ కార్యక్రమాలు ఆపదలో ఉన్నవారినీ ఆదుకోవడంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని చూసి నేర్చుకున్నాను అతనే నా గురువు ! గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వచ్చిన, నా గ్రామంలో ఏ పేద కుటుంబానికి ఆపద వచ్చిన ఆదుకోవాలని నా నా గురువు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేర్పిన. విద్యనే నా లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదవశాత్తు కానీ అనారోగ్య కారణాలతో కానీ ఆ కుటుంబంలో ఒకరు మరణిస్తే చేతిలో చిల్లి గవ్వ ఉండదని ,ప్రతి ఒక్కరికి తెలుసు దహన సంస్కారాలకు కూడా ఇబ్బంది పడతారని ముందుగా ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం చేస్తాను ఆ సహాయం నాకు సంతృప్తిరిస్తుంది అని ,గ్రామానికి ఉపయోగపడే క్రీడలు కానీ ఏ పనులు చేసిన ఏ ఖర్చు పెట్టినా నేను సంతోషంగా ఉంటానని తెలిపారు,( 4) గ్రామ ప్రజలు నీకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామంలో నువ్వు చేయాలనుకున్న పనులు ఏమిటి . ఉప్పల లింగస్వామి గ్రామ ప్రజలకు అనారోగ్యంతో ఆపద వస్తే గ్రామంలో ఒక ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయాలని గ్రామంలోని యువతకు క్రీడా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని నా బలమైన కోరిక అన్నారు (5) గ్రామంలోని యువత మత్తుకు చిత్తవుతున్నారు, జూదానికి బానిసలు అవుతున్నారు ,చివరికి గ్రామంలో గంజాయి నీ కూడా విపరీతంగా వాడుతున్నారనేది తెలిసిన విషయమే దీనిపై మీ ఉద్దేశం ఏమిటి. ఉప్పల లింగస్వామి నేను అతిగా బాధపడే విషయం ఇది ఒక్కటే అందుకే నేను యువతని క్రీడల వైపు దృష్టి సారించాలని గత కొన్ని సంవత్సరాలుగా క్రీడలు నిర్వహిస్తూనే ఉన్నాను ముఖ్యంగా గ్రామంలో ఇంటర్, డిగ్రీ ,బీటెక్, విద్యార్థులు చాలా మంది ఉన్నారు వాళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు కానీ ప్రైవేటు ఉద్యోగాలు కానీ అవకాశం వచ్చినప్పుడు వారితో సమావేశం ఏర్పాటు చేసి మీ చదువుకు ఈ అవకాశం వచ్చింది దీంట్లో మీరు పాల్గొంటే నీకు ఉద్యోగం అవకాశాలు వస్తాయని ,మీకున్న ఈ క్రీడా స్ఫూర్తితో క్రీడా కోటలో ఉద్యోగాలు వస్తాయని ప్రయత్నించాలని గ్రామంలోని ,ఏ గత నాయకులు గ్రామ యువతతో సమావేశాలు ఏర్పాటు చేయలేదు, ప్రభుత్వ ఉద్యోగ ప్రకటనలు వచ్చినప్పుడు యువత ప్రిపేర్ ,కావడానికి వారికి కావలసిన పుస్తకాలని, గ్రామ గ్రంథాలయానికి తెప్పించలేదు ఇవన్నీ గత నాయకులు చేసి ఉంటే ఈ వ్యసనాలకు యువత బారిన పడే వాళ్లే కాదు ,గత నాయకుల తప్పిదం, ,నేను చేయను ,ప్రతి అవకాశం యువతకు కల్పిస్తా ,,అని అన్నారు ఉప్పల లింగస్వామి (6) గత కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామంలో వైకుంఠ ధామాలు, నర్సరీలు, ప్రభుత్వ పాఠశాలను, హరితహారంతో, గ్రామాల రూపురేఖలు మారినాయని చెబుతున్నారు వాటిపై మీ ఉద్దేశం ఏమిటి. ఉప్పల లింగస్వామి అది కెసిఆర్ ప్రభుత్వ" మాయా మశ్చీంద్ర" ఇప్పటికీ మన గ్రామంలో వైకుంఠ ధామాలలో, స్థానాల గదులు లేవు మహిళలు స్థానాలు చేయడానికి అవకాశం లేదు ,పక్క పొలం బావిలో స్థానాలు చేస్తూ వెళ్లదీసుకుంటున్నారు ,ప్రజలు హరితహారం విషయానికి వస్తే లక్షల మొక్కలు నాకడం, అవి మేకలు , పశువులు ,తినడు ఇది తప్ప చెట్లు పెరిగిన దాఖలు లేవు అని అన్నారు, చెట్లు నాటినప్పుడు ,వాటి సంరక్షణ కూడా చేపట్టాలనేది నా ఉద్దేశం .. నర్సరీల విషయానికి వస్తే అధికారులకు చెట్లని పెంచడం కూడా రాదు, అనేది నా ఉద్దేశం ఒక రైతు నా పొలంలో ఈ చెట్లు కావాలని అప్లికేషన్ చేసుకుంటే వారికి ఇచ్చే చెట్లను ఎన్నో లెక్కలు చెప్పి బిల్లులు తినేవారే తప్ప పరిరక్షించే నాయకుడు లేకపోవడంతో అన్నీ గోల్ మాల్ లెక్కలేని నా ఉద్దేశం . ( 7) ఎవరు చేయలేని అభివృద్ధి మీరు ఎలా చేస్తారు ,నిధులు ఎక్కడి నుంచి తెస్తారు., గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు ఉప్పల లింగస్వామి, నా ధైర్యం. నా నమ్మకం కోమటిరెడ్డి రాజన్న తప్పకుండా చేస్తా.కొట్లాడి నిధులు తెచ్చుకునే స్తోమత, నాకు ఉంది నా కాంగ్రెస్ ప్రభుత్వం, మా రాజన్న అండదండలతో ,గ్రామాన్ని అద్భుతంగా ,అభివృద్ధి చేసుకుంటానే ,ధీమనాలో ఉంది అన్నారు ఉప్పల లింగస్వామి (8) రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మీ వ్యక్తిగతంగా నీ స్టెమినాతో వెళ్తారా ,మీ పార్టీ బలంతో పోటీ చేస్తారా.! నేను కాంగ్రెస్ పార్టీ అభిమానిని కానీ గత ఐదు ఆరు సంవత్సరాల లో రాజకీయాలకు అతీతంగా గ్రామానికి సేవ చేస్తూ ఉన్నాను ఒకరికి ఆర్థిక సహాయం చేయాలంటే అతడు ,ఏ పార్టీ అనేది నాకు సంబంధం లేదు ,నా ప్రతి కార్యక్రమం రాజకీయాలకు అతీతంగానే ,ఉంటది గనుక నేను పార్టీ బలంతో ,వ్యక్తిగత బలంతో గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో బరిలో నిలుస్తా ,అని అన్నారు ఉప్పల లింగస్వామి., (9) మీ ఇంటి పేరు ఉప్పల కానీ గ్రామ ప్రజలు , భాగ్యనగర ప్రజలు, మీరు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని దృష్టిలో పెట్టుకొని , నిన్ను "సయం" లింగస్వామిగా, పిలుస్తున్నారు దీనిపై నీ ఉద్దేశం ఏమిటి.ఉప్పల లింగస్వామి నా గ్రామ ప్రజలను నేను ప్రేమతో వరుసలతో పిలుస్తా, అది నాకిష్టం, ,నా గ్రామ ప్రజలు నన్ను ఏ పేరుతో పెట్టి పిలిచిన నేను పలుకుతా ,అది నా గ్రామ ప్రజల ఇష్టం, ఉప్పల లింగస్వామి అన్నా పలుకుతా, "సాయం "లింగస్వామి అన్న పలుకుతా,( 10) మీరు ఎన్నో సంవత్సరాలుగా గ్రామం పై ఎన్నో కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు సహాయం చేస్తూ గ్రామ అభివృద్ధిని, ఆకాంక్షిస్తున్నారు కానీ ఈమధ్య కొందరు మీకు పోటీగా ఆర్థిక సహాయాలు అందజేస్తున్నట్లు తెలుస్తుంది వాళ్లు నీకు రాజకీయంగా, పోటీన మీ ఉద్దేశం ఏమిటి.ఉప్పల లింగస్వామి నేను, ఎవరిపైన కామెంట్ చేయను,, ఎవరేం చేస్తున్నారో గ్రామ ప్రజలకు తెలుసు ,గ్రామానికి ఎవరు ఏం చేస్తారో, కూడా గ్రామ ప్రజలకు తెలుసు సమస్తాన్ నారాయణపురం అంటే చరిత్ర, చైతన్యం కలిగిన నేల మన సంస్థాన్ నేల వారికి అన్నీ తెలుసు ఎవరు కావాలో, ఎవరు వద్దో ,అది గ్రామ ప్రజల చేతుల్లోనే ఉంటుంది అని అన్నారు. ఉప్పల (సాయం) లింగస్వామి..

# బాహుబలి ఐపీవో!

**దేశంలోనే అతిపెద్ద ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌గా రికార్డు**

**పబ్లిక్ ఇష్యూకు రానున్న హ్యుందాయ్**

**రూ.25,000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం**




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: త్వరలో దేశీయ స్టాక్ మార్కెట్లలో ఓ బాహుబలి ఐపీవో రాబోతున్నది. దక్షిణ కొరియా ఆటో రంగ దిగ్గజం హ్యుందాయ్.. ఈ బంపర్ పబ్లిక్ ఇష్యూను భారతీయ ఈక్విటీ మార్కెట్లలోకి తేబోతున్నది. ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా హ్యుందాయ్ కనీసం 3 బిలియన్ డాలర్ల నిధులనైనా సమీకరించాలని చూస్తున్నది. మన దేశ కరెన్సీలో ఇది సుమారు రూ.25,000 కోట్లు కావడం గమనార్హం. ఇప్పటిదాకా ఈ స్థాయిలో ఏ సంస్థ కూడా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి నిధులను సేకరించిన దాఖలాలు లేవు. దీంతో ఈ ఐపీవో వాస్తవ రూపం దాల్చితే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా రికార్డును సృష్టించనున్నది. ప్రస్తుతం ఈ రికార్డు ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ పేరిట ఉన్నది. 2022లో వచ్చిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పబ్లిక్ ఇష్యూ విలువ రూ.21,000 కోట్లు.

### ఏడాది ఆఖర్లో..

ఈ ఏడాది ఆఖర్లో ఈ బడా పబ్లిక్ ఇష్యూను పట్టాలపైకి తీసుకురావాలని హ్యుందాయ్ భావిస్తున్నట్టు సమాచారం. ఐపీవో ద్వారా సంస్థలో 15-20 శాతం వాటాను విక్రయించేందుకు హ్యుందాయ్ కంపెనీ వర్గాలు యోచిస్తున్నట్టు సోమవారం తెలియవచ్చింది. ఈ వాటా అమ్మకంతో 3.3 బిలియన్ డాలర్ల నుంచి 5.6 బిలియన్ డాలర్ల వరకు నిధులను అందుకోవచ్చంటున్నారు. మరోవైపు దీనిపై కంపెనీ వర్గాలను సంప్రదించినా వారు స్పందించేందుకు నిరాకరించారు. కాగా, ప్రస్తుతం దేశీయ వాహన మార్కెట్‌లో మారుతీ సుజుకీ తర్వాత హ్యుందాయ్‌దే రెండో స్థానం. 1996లో భారత మార్కెట్‌లోకి హ్యుందాయ్ ప్రవేశించింది. ఇప్పుడు మార్కెట్‌లో 13 హ్యుందాయ్ మాడల్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా సంస్థకు 1,366 సేల్స్ పాయింట్లు, 1,549 సర్వీస్ పాయింట్లున్నాయి.

### లైన్‌లో రూ.72వేల కోట్ల ఐపీవోలు

దేశీయ స్టాక్ మార్కెట్లలోకి రావాలని కార్పొరేట్లు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలోనే మార్కెట్ రెగ్యులేటర్ సెబీ అనుమతి కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు. మొత్తం 66 కంపెనీలు ఐపీవోకు రావాలని చూస్తుండగా, ఇందులో 25 సంస్థలకు ఇప్పటికే సెబీ నుంచి ఆమోదం లభించింది. ఈ ఐపీవోల విలువ రూ.27,190 కోట్లుగా ఉన్నది. మరో 41 సంస్థలు సెబీ అంగీకారం కోసం వేచిచూస్తుండగా, వీటి విలువ రూ.45,576 కోట్లుగా ఉన్నట్టు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. ఈ మొత్తం కలిపితే రూ.72,000 కోట్లపైమాటే. ఈ ఏడాది ఓలా ఎలక్ట్రిక్, ఆఫీస్, మొబీక్విక్, ఫ్రోటీ, ఓరావెల్ స్టేస్, గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్ వంటి కొత్త తరం టెక్నాలజీ సంస్థలు ఐపీవోకు రావచ్చన్న అంచనాలున్నాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, పర్యాటక రంగాలకు చెందిన కంపెనీలతోపాటు 15-20 యూనికార్న్‌లు సైతం ఐపీవోల రేసులో ఉండొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, గత ఏడాది 57 సంస్థలు ఐపీవోల ద్వారా రూ.49,434 కోట్ల నిధులను సమీకరించాయి.



# రాయదుర్గంలో ఆగిన ట్రేడ్ సెంటర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 : హైదరాబాద్ రాయదుర్గంలోని నాలెడ్జ్‌సిటీలో టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో ప్రతిపాదిత 5స్టార్ లగ్జరీ హొటల్ కమ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణం వాయిదా పడింది. తాము పిలిచిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్(ఆర్ఎఫ్‌పీ)ను అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్టు, ఎప్పుడు చేపట్టేదీ తరువాత వెల్లడిస్తామని టీఎస్ఐఐసీ ప్రకటించింది. మైండ్‌స్పేస్ జంక్షన్ వద్ద మూడెకరాల వైశాల్యంలో ప్రైవేటు భాగస్వామ్యంతో దీని నిర్మాణానికి గత ఏడాది అక్టోబర్‌లో టీఎస్ఐఐసీ ఆర్ఎఫ్‌పీలు ఆహ్వానించిన విషయం తెలిసిందే. దీని అంచనా వ్యయం రూ.500కోట్లుగా నిర్ణయించారు.**




# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

నాచారం, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5 :మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీ నుంచి భవాని నగర్ రోడ్ నెంబర్ 5 పెద్దనాల వరకు రూపాయలు 27 లక్షల తో చేపటనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా డివిజన్లో భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పనులలో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్, డిజిఎం సతీష్, మేనేజర్ సందీప్, కాలనీవాసులు నెమలి రవికుమార్, శ్రావణ్, రవి చారి, చంద్రకాంత్ యాదగిరి, బీఆర్ఎస్ నేతలు వాసు గౌడ్, కటార్ల భాస్కర్, హమాలీ శీను, కుంటి కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి సత్తయ్య, అనీల్, లంబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల కు స్వయం సేవక్ గా ప్రస్థానం

# 97వ సంవత్సరంలో భారతరత్న పురస్కారం

## బాల స్వయం సేవక్ నుంచి ఉప ప్రధాని వరకు లాల్ కృష్ణ అద్వానీ జీవిత ప్రస్థానం "వార్త మిర్రర్ "ద్వారా మీకోసం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆడ్వాణీ బీజేపీ వ్యవస్థాపకుల్లో ఒకరు. కేవలం 2 సీట్లకు పరిమితమైన పార్టీని 200 సీట్లకు చేర్చినవారిలో ఆయన ఒకరు. 97 ఏళ్ల ఆడ్వాణీ జీవత చరమాంకంలో ఉన్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్ లోని, ప్రస్తుతం పాకిస్థాన్ లో ఉన్నకరాచీ పుట్టిన లాల్ కృష్ణ అడ్వాణీ 14 ఏళ్ల వయసులోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరారు. దేశ విభజనకు ప్రస్తుతం ఉన్న సజీవ సాక్షుల్లో ఆయన ఒకరు. కరాచీలోని సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్లో చదివి.. అక్కడి హైదరాబాద్ లో డీజీ నేషనల్ కాలేజీలో న్యాయ విద్య పూర్తి చేశారు. 1941లో పద్నాలుగేళ్ల వయసులో సంఘ్ లో చేరారు. 1947లోనే సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. అప్పటికి ఆయనకు 20 ఏళ్లు మాత్రమే. అదే సమయంలో దేశ విభజనతో భారత్ కు వచ్చేశారు. రాజస్థాన్ లో ప్రచారక్ గా పనిచేశారు. 1957లో ఢిల్లీ వెళ్లి జన సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో పోటీకి దిగి విజయం సాధించారు. ఆ తర్వాత కౌన్సిల్ అధ్యక్షుడిగానూ గెలిచారు. 1970–72లో జన సంఘ్ ఢిల్లీ చీఫ్. సంఘ్ పత్రిక ఆర్గనైజర్ లో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. ఇక అప్పటినుంచి ఆయన చురుకైన రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1970లో ఢిల్లీ నుంచి,1976లో గుజరాత్ నుంచి రాజ్యసభకు వెళ్లారు. 1977–80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 1977–79మధ్య సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీకి రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1980లో వాజ్ పేయితో కలిసి బీజేపీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996 ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1998లో మిత్రపక్షాలతో కలిసి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999 ఎన్నికల్లో గాంధీనగర్ నుంచి అడ్వాణీ గెలిచారు.



# గంగుల శ్రీనివాస్ కు జాతీయ పురస్కారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5

రాయికల్ మండలం మైతపూర్ గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాస్ సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గతంలో నిరుపేదల కు అన్నదానం, పేద యువత వివాహానికి ఆర్థిక సహాయం, రోగులకు ఆర్థిక చేయూతఇలా ఆయన చేసిన అనేక సేవలను పురస్కరించుకొనియువ చైతన్య యూత్ వెల్ఫేర్ సొసైటీ తెలంగాణజాతీయ నాయకులు వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలు వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని టిఎన్జీవో భవన్ గంగుల కు శ్రీనివాస్ జాతీయ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నిర్వాహకులు కొనియాడారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్డం విద్యార్థులకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 5

లయన్స్ క్లబ్ రాయికల్ వారు ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం రోజున మెట్ పల్లి లో జరిగిన రీజియన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మొదటి బహుమతి పొందడం జరిగింది. అందులో ముఖ్యంగా శ్రీరామ లక్ష్మణ జానకి సమేత హనుమంతుడు వేషధారణలతో పాటు వారి ప్రవచనాలు, రామాయణ గానం పై లవకుశుల అభినయం ప్రధాన పాత్ర పోషించాయి. అందుకుగాను పౌరాణిక పాత్రలు పోషించి ప్రథమ బహుమతి రావడానికి కారణమైన పట్టణంలోని విస్డం హై స్కూల్ విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. అలానే అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ,వారి సర్వాంగీన వికాసానికి కృషి చేస్తూ, నిన్న జరిగిన ట్రస్మా జగిత్యాల జిల్లా ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్ష పదవిని చేపట్టిన పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ని అభినందిస్తూ వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆది రెడ్డి, కార్యదర్శి మొసరపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, జడ్సీ కాటిపల్లి రాంరెడ్డి, డిసి మ్యాకల రమేష్, కడకుంట్ల నరేష్, బొమ్మ కంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కోతులపురం గ్రామంలో

# దళారుల చేతిలో కబ్జాకు గురవుతున్న భూములు

## ఆక్రమణకు గురైన నక్ష బాటలో ట్రాన్స్ఫార్మర్ అక్రమ

## కట్టడాన్ని తక్షణమే నిలిపివేయాలని ఎమ్మార్వో, మండల ఏఈ కి వినతి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపుర్ మండలం కోతులపురం గ్రామం నందు 34 సర్వే నెంబర్ లో గల భూమి యజమాని నక్ష బాటను ఆక్రమించి అందులో ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు చేస్తున్న విషయాన్ని ఆ గ్రామ ప్రజలు తెలుసుకొని అట్టి పనులను అడ్డుకోవడం జరిగింది. అయినా కూడా అతను వినకపోవడంతో, గ్రామ ప్రజలు మండల ఎమ్మార్వో ని కలిసి 34 సర్వే నెంబర్ గల భూమిని సర్వే చేసి నక్షబాట హద్దులు నాటాల్సిందిగా కోరడం జరిగింది.అలాగే నారాయణపుర్,ఏఈ ని కలిసి ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేసి నక్ష బాట హద్దురాళ్ళు నాటే అంతవరకు ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు కొనసాగించవద్దు అని కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్ ,సతీష్, రాములు, గోపాల్, పురుషోత్తం, నరేష్ ,యాదగిరి, శివ శంకర్ పాల్గొన్నారు.



# అండర్ 14 నేషనల్ కబడ్డీ జట్టులో పాల్గొన్న శాన్వికి సత్కారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 5

రాయికల్ పట్టణానికి చెందిన వేముల శాన్వి అండర్ 14 నేషనల్ కబడ్డీ జట్టులో తెలంగాణ రాష్ట్ర%శీ% నుండి నేషనల్ స్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న శాన్వి ను ఎస్ఐ అజయ్ గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో వేముల సామ్రాట్, నాయిని మహేష్, బందారపు రాజేష్ తదితరులు ఉన్నారు.



# డాక్టర్ పద్మజ మేడం గారికి జన్మదిన

# శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి డాక్టర్ పద్మజ ఫెటీలిటీ సెంటర్ లో డాక్టర్ పద్మజ ఫెటీలిటీ అధినేత డాక్టర్ పద్మజ మేడం ను కలిసి పూల బోకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి డాక్టర్ పద్మజ ఫెటీలిటీ సెంటర్ లలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తమ సేవలు గొప్పయని తన సేవలను కొనియాడారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



# తెలంగాణ రాష్ట్ర స్పీకర్ కి మెమోరండం అందజేసిన గోపి రజక

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

## అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరిన ముత్యాల నర్సింగ్ రావు

## స్పీకర్ గా నియమితులైనందుకు

## శుభాకాంక్షలు తెలిజేస్తూ సన్మానించిన ఓరుగంటి వెంకటయ్య

హైదరాబాద్, వార్త మిర్రర్ :హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగ్ రావు,రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య. రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రజక కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబాటుతనానికి గురైతున్నారని అదేవిధంగా రజక వృత్తిదారులు అనేక ఇబ్బందులకు గురైతున్నారని ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగ్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తమరు కూడా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన(మాల) వారు కావున మా రజక కులస్తుల పరిస్థితులు బాగా తెలిసిన వారైనందున తెలంగాణ రాష్ట్రంలోని రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించే విధంగా తమరు కూడా ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గతంలో దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ తీసుకొచ్చిన 56/1984 ఆర్డినెన్స్ ను గుర్తుచేస్తూ మెమోరండం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన వారికి తెలంగాణ రాష్ట్ర రజక కులస్తుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.స్పీకర్ మాట్లాడుతూ రజకుల ఎస్సీ అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు



# సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండండి.. లేదంటే తగిన పర్యవసానాలు తప్పవు

## సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్

## అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ శాలిని జాదవ్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 05: (వార్త మిర్రర్): సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండండి.. లేదంటే తగిన పర్యవసానాలు తప్పవని సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ శాలిని జాదవ్ అన్నారు. సోమవారం ఉప్పల్ పరిధి హబ్సిగూడ లోని ఒమేగా డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థినులకు సోషల్ మీడియా, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం శాలిని జాదవ్ మాట్లాడుతూ ఆగంతకులు సోషల్ మీడియాలో అమ్మాయిలతో పరిచయం పెంచుకుని.. వాళ్ల ఫొటోలు, వీడియోలు సేకరించి, వాటిని మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు.అపరిచితులతో చాటింగ్ చేసి, వాళ్లకు ఫొటోలు షేర్ చేసి.. అమ్మాయిలు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా రెండు కేసులను ప్రస్తావిస్తూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. "ఇటీవల ఇద్దరుయువతులను దుండగులు బ్లాక్ మెయిల్ చేశారు. ఫేస్ బుక్ లో అమ్మాయిలను ట్రాప్ చేసి.. వాళ్ల ఫొటోలు, వీడియోలు సేకరించారు. ఆ తర్వాత వాటిని మార్ఫింగ్ చేసి, అమ్మాయిలను బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ రెండుకేసుల్లో పోలీసులు నిందితులను అరెస్టు చేశారని చెప్పారు. ఇలా సోషల్ మీడియా వేదికగా అమ్మాయిలను ట్రాప్ చేసి, బ్లాక్ మెయిల్ చేస్తున్నారని.. ఎవరినిపడితే వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. "గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫ్రెండ్ రిక్వెస్టులను యాక్సెప్ట్ చేయొద్దు. లైక్స్,కామెంట్లకు వాళ్ల మాయలో పడిపోవద్దు. ఫొటోలు, వీడియోలు షేర్ చేయొద్దు. ఫొటోలు షేర్ చేయడం, వీడియో కాల్స్‌మాట్లాడటం లాంటివి చేస్తే.. వాటిని దుండగులు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ఈ క్రమంలో అత్యాచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటివి బయటకు చెప్పుకోలేక చాలామంది బాధితులు నరకం అనుభవిస్తున్నారని శాలిని జాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ కవిత, అధ్యాపకులు శ్రీమణి ఉన్నారు.



# శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ను సన్మానించిన తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. మహేశ్వరరావు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 05: (వార్త మిర్రర్ ): శంకర్‌పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్ ను సోమవారం తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు డా మహేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న ఎంపీడీవో వెంకయ్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయుడు డా. రంజిత్ కుమార్ గౌడ్ ఉన్నారు.



# శంకర్‌పల్లి మండల, మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి: కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 05: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల, మున్సిపాల్టీ ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ను కోరారు. సోమవారం ఆయన నివాసంలో భీమ్ భరత్ ను నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వం నుండి రెండున్నర కోట్లు మంజూరు చేయించాలని వినతి పత్రం అందజేశారు. అందుకుగాను భీమ్ భరత్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఏజస్, ప్రశాంత్ కుమార్, బద్దం కృష్ణారెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్ ఉన్నారు.



# భువనగిరిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి టౌన్ ప్రిన్స్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు , జడ్పిటిసి బీరు మల్లయ్య , బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న శాంతినికేతన్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన తెలంగాణ విద్యార్థి సమితి

ఎల్బీనగర్ ,5 ఫిబ్రవరి వనస్థలిపురం, సచివాల నగర్ కాలనీలోని శాంతినికేతన్ పాఠశాల యజమాన్యం ఒక భవనంలో నడిపిస్తున్న పాఠశాలకు అనుమతులు తీసుకొని పక్కనే ఆనుకొని ఉన్న మరో భవనాన్ని తీసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను నడిపిస్తున్నారని తెలంగాణ విద్యార్థి సమితి రాష్ట్ర అధ్యక్షులు మంద రమేష్ మాదిగ, బిసి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి రాకేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం పాఠశాల అనుమతులపై తాము పర్య వేక్షించడానికి వెళ్లిన సమయంలో ఒక బిల్డింగుకు మాత్రమే అనుమతులు తీసుకొని పక్కనే ఉన్న మరో భవనములో ఎలాంటి అనుమతులు లేకుండా అదనపు తరగతులను నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారు గుర్తు చేశారు. ఇట్టి విషయంపై వెంటనే సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని ,అధికారులు ఈ పాఠశాల భవనాలను సందర్శించి విద్యార్థులకు న్యాయం చేసి పాఠశాల యజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యా సంఘాల నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థలను కొనసాగిస్తూ పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థుల వద్ద లక్షలకు పైగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ ప్రాంతంలో అనేక ప్రైవేటు పాఠశాలను నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూ లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, తమకు విద్యాశాఖ అధికారులు సహకరించి పేద, మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పనింద్ర నాయక్ ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డిఓకు వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులు

### సర్వే నెంబర్ 113,114లో వర్కింగ్ ని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం ఆర్డీవో జగన్నాధ రావుకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల విలేకరులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని 113,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించగా ఇట్టి విషయాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి స్థానిక ఆర్డిఓ కి తెలిపామన్నారు. ఆర్డిఓ జగన్నాధ రావు అట్టి భూమిని గతనెల జనవరి 20న సర్వే చేయించి హద్దురాల నాటి బౌండరీలను ఫిక్స్ చేశారన్నారు.కానీ రెండు రోజులు తిరగకముందే గుర్తుతెలియని వ్యక్తులు హద్దురాలను రాత్రి వేళలో కూల్చివేసారని అన్నారు.అట్టి సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక అధికారులకు గతంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అట్టి ప్రభుత్వ భూమికి సరైన రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రించారన్నారు.ప్రజా అవసరాల కోసం, ప్రభుత్వ కార్యకలాపాల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడాలని తాము నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు.ఇట్టి ప్రభుత్వ కాపాడాలని ఆర్డిఓ కి వినతి పత్రం ఇచ్చినామని అన్నారు.ఇట్టి ప్రభుత్వ భూమిలో ఎంతోకలంగా ఎదురు చూస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, ఆదుకోవాలని ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం జర్నలిస్టులు తంబారేణి రవీందర్, ఎర్ర సాని సతీష్ కుమార్,మంచికంటి రమేష్ గుప్త, కొండమడుగు శ్రవణ్ కుమార్,తిరుమలగిరి వెంకటేశ్వర్లు,ఆరుట్ల లింగస్వామి, కూచిమల్ల భగవంతు, ఊదరి శ్రీకాంత్, వరికుప్పల తోనేశ్వర్, బొమ్మ మల్లేష్, పల్లపు కృష్ణ,ఊదరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బెంగలూరు హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఫిరంగినాల కబ్జా పట్టించుకోని అధికారులు



వార్త మిర్రర్ శంషాబాద్బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఓ హాస్పిటల్ ఫిరంగినాల కబ్జాకు గురవుతుంది. సోమవారం ఓ ప్రైవేట్ హాస్పిటల్ మధుర నగర్ కాలనీలో సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బరితెగించారు ఏకంగా ఫిరంగి నాలాపై మట్టి పూసి దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారు స్థానికులు ప్రశ్నించగా ఇది నా సొంత ఫ్లాటు అంటున్నాడని స్థానికులు పేర్కొన్నారు. చరిత్ర కలిగిన ఫిరంగి నాలా ఇప్పటికే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అనేక చోట్ల కబ్జాబ్ గురి కాగా కొన్ని చోట్ల. కబ్జాలకు పాల్పడుతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొన్నిచోట్ల బహుళ అంతస్తులు అందులో నివాసం ఉంటున్నారు హోటల్లు దాబాలను నిర్మించి వాటిని లీస్ ఇచ్చారు. ఇలా మున్సిపాలిటీ పరిధిలో అనేక చోట్ల ఫిరంగినాలకు కబ్జా అవుతున్న ఇరిగేషన్ అధికారులు తమకు పట్టదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా చరిత్ర కలిగిన ఫిరంగినాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు ఈ మధ్యకాలంలో ఫిరంగినాలపై ఓ భవనాన్ని నిర్మించి దాని కమర్షియల్ హోటల్ కి ఇవ్వడం విడ్డూరం. ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ కాలనీవాసులు ఆరోపించారు.ఫిరంగినాలను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.. ఇరిగేషన్ డి ఈ దిద్యా నాయక్ఫిరంగినాలను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉద్దేశించేది లేదని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిరంగినాల హద్దురాలు పాతమని ఫిరంగిరాల కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు



## నాలుగో రోజుకు చేరిన వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 113 ,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మండల పాత్రికేయులు మాట్లాడుతూ..చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల జర్నలిస్టులు ఫిబ్రవరి 1 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టామని అన్నారు. చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించి నిరుపేదలైన జర్నలిస్టులను ఆదుకోవాలని అధికారులను కోరారు. జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో జర్నలిస్టులు తంబారేణి రవీందర్, ఎర్ర సాని సతీష్ కుమార్,మంచికంటి రమేష్ గుప్త, కొండమడుగు శ్రవణ్ కుమార్,తిరుమలగిరి వెంకటేశ్వర్లు,ఆరుట్ల లింగస్వామి, కూచిమల్ల భగవంతు, ఊదరి శ్రీకాంత్, వరికుప్పల తోనేశ్వర్, బొమ్మ మల్లేష్, పల్లపు కృష్ణ,ఊదరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## చెట్టుకుఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 5యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన పసల సతీష్ 24 సం: చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పసల సతీష్ భార్య పసల భాగ్యరేఖ వీరికి గత ఐదు సంవత్సరాల క్రితమే వివాహం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అతని భార్య ఫిర్యాదు మేరకు వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.ఆమె భర్త పసల సతీష్ కుమార్ మద్యానికి బానిసయ్యాడు.మద్యం సేవించి జీవితం గడపవద్దని ఆమె కుటుంబ సభ్యులు భర్తను మందలించారు. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈనెల 4వ తారీఖున ఆమె భర్త తమ పొలానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు.అయితే ఇంటికి తిరిగి రాకపోవడంతో రాత్రి వరకు ఫోన్ చేసినా స్పందించలేదు.ఆ తర్వాత 05 న 06.00 గంటలకు ఆమె మామ బాలస్వామి తమ పొలానికి వెళ్లగా, అక్కడ తన భర్త బాదం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య ఫిర్యాదులో పేర్కొన్నదని తెలిపారు. వెంటనే ఆమె గ్రామస్తులు మాదాసు మరియన్న,మాదాసు జోసెఫ్,చిన్న బత్తిని బాలస్వామి,ఆమె మామ మృతదేహాన్ని కిందకు దించి మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు.అయితే తన భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని చెప్పింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వలిగొండ ఏఎస్ఐ ఎం. శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.



## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ శిక్షణ

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 5:

జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి సోమవారం జిల్లా లో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇవ్వడం ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగిందిఈ సందర్భంగా ఎస్పీ సన్ ఫ్రిత్ సింగ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలన్నారు ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ సన్ ఫ్రిత్ సింగ్ అభినదించారుఈ శిక్షణలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు భీమ్ రావు డీఎస్పీలు వెంకట స్వామి రవీంద్ర రెడ్డి, రవింద్ర కుమర్ రంగ రెడ్డి, ఎస్బీ సీసీఎస్ ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర్ రావు వేంకటేశ్వర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ లు జానిమియా వేణు సి.ఐ లు రిజర్వ్ ఎస్సై లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## అదమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి అధ్వర్యంలో రైతులకు అవగాహన

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 5యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దోనురు ప్రతాప రెడ్డి గార్డెన్ లో అధమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి అధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు సోమవారం రోజున ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదమ కంపెనీ నేషనల్ సేల్స్ హెడ్ పాపునాయుడు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యసంగి వరి సేద్యంలో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యల్లో మొగిపురుగు,అగ్గి తెగులు,సమస్యలకు బోరెగాన్ 50 ఎస్పీ,బ్లాజిల్ క్లాస్టోడియ మందులను వాడాలని సూచించారు.అనంతరం రంగ ప్రవీణ్,తవుటం నరహరిలు పాపు నాయుడిని ఘనంగ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సతీష్ కుమార్,సేల్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నర్సింహా రెడ్డి, ఏజిఎం మార్కెటింగ్ శివప్రకాష్, డిస్టిబ్యుటర్లు రంగా చంద్రశేఖర్,డీలర్స్ నరేంద్ర కమిషన్,రఘురామ, ఇస్మాయిల్,శ్రీనివాస ట్రేడర్,తదితరులు పాల్గొన్నారు.



## మోడీ సర్కార్ క్రీడాకారులకు పెద్ద పీట వేస్తూ ప్రొత్సహిస్తు ప్రోత్సహిస్తుంది.... మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు

### ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు జాతీయ సైక్లిస్ట్ ఛాంపియన్

### మ్యాక్స్ వెల్ ట్రీవర్ దంపతులను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఫిబ్రవరి 5... ప్రతిభవంతులైన క్రీడాకారులను గుర్తించి, గౌరవించాలనే భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ మహిళ మోర్చా అధ్వర్యంలో సోమవారం తార్నాక విజయపురి కాలనీకి నికి చెందిన అంతర్జాతీయ సైక్లిస్టిక్ ఛాంపియన్ డా. మ్యాక్స్ వెల్ ట్రివర్ దంపతులను వారు ఘనంగా సన్మానించారు. దాదాపు 10 ఏళ్ల పాటు జాతీయ స్థాయిలో సైక్లింగ్ ఛాంపియన్ గా ప్రతిభ చాటిన వారిని మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించడం జరుగుతుందని ఎమ్మెల్సీ రామచంద్రరావు. వందలాది మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ, అనేక మంది ఉత్తమ క్రీడాకారులను తయారుచేస్తున్న జాతీయ క్రీడాకారుడు మ్యాక్స్ వెల్ ట్రివర్ సేవలను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.



## సెట్ బ్యాక్ లేకుండా బిల్డింగ్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదుజి

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 5:జగిత్యాల పట్టణంలో సెట్బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్న మున్సిపల్ పాలకవర్గం సిబ్బంది పట్టించుకున్న పాపాన పోవడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయిఅయితే జగిత్యాల పట్టణ నడిబొడ్డున గలటవర్ సర్కిల్ మజీద్ కు ఎదురుగా సెట్ బ్యాక్ లేకుండా యథేచ్ఛగాబిల్డింగ్ నిర్మాణం చేపడుతున్న మున్సిపల్ సిబ్బంది అటుగా వెల్లకపోవడం విమర్శలకు తావిస్తున్నదని పలువురు వాపోతున్నారు దాని పక్కనే25 ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన భవనాలు సెట్ బ్యాక్ వదిలి కట్టగా ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న సదరు యజమాని సెట్ బ్యాక్ లేకుండా రోడ్డును అక్రమించుకుని నిర్మాణం చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల కు చెందిన బాస ప్రకాష్ సోమవారం జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారునిబంధనలు పాటించకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని భవన నిర్మాణ యజమనిపై చర్యలు తీసుకుని అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని ప్రకాష్ కమిషనర్ ను కోరారు



## శంకర్పల్లి లో 31 కిలోల 300 గ్రాముల గంజాయి స్వాధీనం

శంకర్పల్లి: ఫిబ్రవరి 05: (వార్త మిర్రర్ ): వైజాగ్ నుండి శంకర్పల్లికి గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన ఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం శంకర్పల్లి ప్రధాన చౌరస్తాలో పోలీసుల తనిఖీలలో భాగంగా మహారాష్ట్ర పర్భాని జిల్లా గంగాకేడ్ గ్రామానికి చెందిన శ్యామ్ వైద్యనాథ్ గైక్వాడ్ (36), కౌస భాయ్ సోగేవాడు (55) ల వద్ద 31 కిలోల 300 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని సిఐ పేర్కొన్నారు.



## జన్వాడలో గుర్తు తెలియని మహిళ మృతి

శంకర్పల్లి: ఫిబ్రవరి 05 (వార్త మిర్రర్ ): గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం శంకర్పల్లి మండల పరిధిలోని జన్వాడ గ్రామ బీరప్ప ఆలయ ఆవరణలో గుర్తుతెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైందని పేర్కొన్నారు. మహిళ వయస్సు 20 – 25 సంవత్సరాలు ఉంటుందని, కుడి చెయ్యి విరిగి ఉన్నదని, కుడి చేతి పై మెహందితో రేష్మి, సర్వన్ అమీర్ ఖాన్, కిరణ్ సార్, రవి తేరా, లవ్ యు అని వ్రాసి ఉన్నదని తెలిపారు. తెలుపు రంగు ప్యాంటు నలుపు రంగు టీ షర్టు పింక్ కలర్ టాప్ ధరించి ఉన్నదని సీఐ తెలియజేశారు. మృతురాలిని ఎవరైనా గుర్తించినట్లయితే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



## మూడో వార్డు కాలనీవాసులకు రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని తొలగించిన

నలపరాజు పద్మ స్వామి (ఎన్పిఎస్ )

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ :నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామం 3వ వార్డ్ లో ఎన్నో ఏళ్లుగా రోడ్డు మధ్యలో కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు పద్మ స్వామి అధికారులతో మాట్లాడి లైన్మెన్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తొలగించటం జరిగింది.గ్రామ ప్రజలు, కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు...



## లాలాగూడ నూతన ఇన్స్ పెక్టర్ గా పల్లె పద్మ బాధ్యతలు స్వీకరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5... లాలాగూడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా పల్లె పద్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 2004 బ్యాచ్ కు చెందిన ఇన్స్ పెక్టర్ పల్లె పద్మ ఇది వరకు మారేడ్ పల్లి డీటెక్టివ్ ఇన్స్ పెక్టర్ గా, సుల్తాన్ బజార్ ఇన్స్ పెక్టర్ గా అదే విధంగా సీసీఎస్ లో ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహించారు. ఎక్కడ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహించిన మధులత సీసీఎస్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా లాలాగూడ ఇన్స్ పెక్టర్ పల్లె పద్మ మాట్లాడుతూ నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతియుత వాతావరణం నెలకొనే విధంగా నేరాల నియంత్రణ కు తనవంతు కృషి చేస్తానన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన సామ్రాట్ కిరణ్ కి హార్దిక శుభాకాంక్షలు



మునుగోడు, వార్త మిర్రర్ :బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీఎస్పీ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజరావు పత్రిక ప్రకటన ద్వారా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన సామ్రాట్ కిరణ్ బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా తెలియజేశారు.ఈ సందర్భంగా సామ్రాట్ కిరణ్ కి, రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు.అదే విధంగా బహుజన రాజ్యం వచ్చేవరకు మడమ తిప్పను మాట తప్పను, బహుజనుల అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తానని తెలియజేశారు.



## సిద్దిపేట వర్గల్ సరస్వతి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న గ్రేటర్ హైదరాబాద్ నగర్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5.. గ్రేటర్ హైదరాబాద్ నగర్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి కుటుంబ సమేతంగా సిద్దిపేట వర్గల్ సరస్వతి దేవాలయాన్ని దర్శించుకున్నారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరు బాగుండాలని ఆ సరస్వతీ దేవి అనుగ్రహం మరియు ఆశీస్సులు ఎల్లపుడు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.



## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సారగండ్ల నరేష్ 50,116 /-రూ,, విరాళం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సవాలకు వైట్ రిడ్జ్ హెూటల్స్ అధినేత సారగండ్ల నరేష్ 50,116/- రూ,, విరాళంగా రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, యూత్ సభ్యులు తొండల అనిల్,కోరే మహేష్, పంజాల రాజు, వివేకానంద,లోడి మహేష్, పైళ్ళ రాజు,నాతి వినయ్, లోడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కార్మెల్ పెద్దపీట

మందమర్రి ఫిబ్రవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి కోల్ బెల్ట్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కార్మెల్ విద్యాసంస్థ పెద్దపీట వేస్తుందని,కార్మెల్ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగారని కార్మెల్ పాఠశాల కరస్పాంటెడ్ జెవిఆర్ రెక్స్ తెలిపారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 6న పాఠశాల 60వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్రమంత్రి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ దనసరి అనసూర్య (సీతక్క) తో పాటు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు, అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి కారకులైన ఫాదర్ థామస్ విలియం తోపాటు పలువురు బిషప్ లు హాజరవుతున్నారన్నారు. 1963లో స్థానిక ప్రజల సహకారంతో నిర్మాణమైన పాఠశాల నేడు అంచెలంచలుగా ఎదిగి, 60 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ఏకైక లక్ష్యంగా, క్రమశిక్షణతో నాణ్యమైన విద్యాబోధన అందించడంలో కార్మిల్ యాజమాన్యం ముందుందని, పాఠశాల ఈ స్థాయికి చేరుకోవడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందించిన సహకారం, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వల్ల సాధ్యమైందని వివరించారు. ఫీజుల కంటే విద్య ప్రమాణాలకు కార్మెల్ యాజమాన్యం ప్రాధాన్య ఇస్తుందని, పాఠశాల అధ్యాపకులు అంకితభావంతో పనిచేయడంతో అద్భుత ఫలితాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అన్ని సౌకర్యాలతో పాఠశాల ఆధునికరించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జూనియర్ కళాశాలను సైతం ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్య బోధన అందిస్తూ, ఉన్నత విద్య వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం మరువలేనిదనన్నారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు,వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.




## యోగా పోటీలో ప్రథమ బహుమతి సాధించిన రమేష్

మందమర్రి ఫిబ్రవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో ఆదివారం నిర్వహించిన కాకా వెంకటస్వామి స్మారక జాతీయస్థాయి యోగా పోటీల్లో పట్టణానికి చెందిన కొంపల్లి రమేష్ కుమార్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. బెల్లంపల్లి పట్టణంలోని నిర్వహించిన యోగా పోటీలలో 50-60 సంవత్సరాల విభాగంలో రమేష్ కుమార్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పట్టణంలో యోగా గురువులు,శిక్షకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



## ఉస్మానియా యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఆధ్వర్యం లో ఆర్ట్స్ కలశాల ముందు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5...కృష్ణ జలాల అప్పగించ డాన్ని నిరసిస్తూ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ కేంద్రానికి చంద్రబాబుకి తొత్తుగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి గౌరవప్రదమైన పదవిలో ఉండి అవాస్తవాలు, అర్ధసత్యాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. పునర్విభజన చట్టాన్ని రూపొందించినది ఎవరు? ఆ కమిటీలో ఉన్నది ఎవరనీ ప్రశ్నించారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించాలని చట్టంలో పెట్టింది కాంగ్రెస్ కాదా? అని నిలదీశారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి చేస్తున్నది అదేనన్నారు. ఒకవేళ కాంగ్రెస్ ఆరోపణలే నిజమైతే రెండు నెలల క్రితం వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను కేంద్రానికి ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసరికి మినిట్స్ లో తప్పుచాశారని, దాన్ని సవరించాలని బోర్డుకు లేఖ రాస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ఆనాడు పోరాడింది బీఆర్ఎస్ పార్టీయేనని గుర్తుచేశారు. గొప్పవాళ్లను తిట్టినంత మాత్రాన గొప్పవారైపోరంటూ రేవంత్ రెడ్డికి చురకలు అంటించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, రమేష్ గౌడ్ ,మిథున్ ,రామకృష్ణ ,నాగేందర్ రావు ,అవినాష్ ,శ్రీను నాయక్ , సంపత్. ప్రశాంత్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకున్నందుకు వార్డెన్ సస్పెండ్ చేయాలి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఎక్స్ గ్రేసియా చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి మరియు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ లో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సాంఘిక సంక్షేమ హాస్టల్ ని సందర్శించి, సంబంధిత అధికారులను విద్యార్థుల ఆత్మహత్యకు గల కారణాలు అడిగి వివరాలు సేకరించడం జరిగినది. మరియు సంబంధిత వార్డెన్ ను సస్పెండ్ చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఎక్స్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు , జడ్పిటిసి బీరు మల్లయ్య , బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ కు మతిభ్రమించింది



మందమర్రి ఫిబ్రవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి పదవి పోయినన బాధలో బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు మతిభ్రమించిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆరోపించారు. సోమవారం ఆయన ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇది సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిస్తే బాల్క సుమన్ ఇంటి నుండి బయటకు రాలేడన్నారు.ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడాలో నేర్చుకోవాల్సిందిగా బాల్క సుమన్ కు సూచించారు.ఇలాంటివి ఇంకొకసారి మాట్లాడితే సుమన్ కు తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు.



## సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5

బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో గల శ్రీ సమ్మక్క సారాలమ్మ జాతర కమిటీ అధ్యక్షులు జంగిడి సంజీవ రెడ్డిని మానకొండూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డిని సోమవారం రోజున దేవక్కపల్లి లోని సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జంగిడి దేవా రెడ్డి,కాదాసి అఖిల్, కొండం తిరుపతి రెడ్డి,జనుగం ముత్తయ్య, సోరుపాక రాజు, రావుల రాజి రెడ్డి,కొయ్యడ శివ సాయి,రావుల రంగా రెడ్డి, జనగాం రాజు,అటికం సత్తయ్య, జంగిడి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నల్లాల మధుసూదన్ రెడ్డి,కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందచేత

మందమర్రి ఫిబ్రవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ లో రక్త విలువలు తక్కువగా ఉన్నందున సింగరేణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు ఏరియా సోమవారం సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో రక్తనిల్వలు తగ్గినాయని, రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈసందర్భంగా జిఎం ఏ మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ, ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అప్రెంటిస్ లతో రెండు రోజుల్లో రక్త దాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం రోజు బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజిక వర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ మంత్రి కడియం శ్రీహరి, జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు,వివిధ మండల పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,జడ్పీటీసీలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాలిన మృతదేహం ఎవరిదంటే

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా కాలిన మృతదేహం ఎవరిదంటే

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం గ్రామ శివారులో వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి వెంట దారుణం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంతో సహా ఓ వ్యక్తి సజీవ దహనమయ్యారు. వాహనం నెంబర్ ప్లేట్ ఆధారంగా వ్యక్తి కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ కు చెందిన నాగరాజుగా పోలీసులు గుర్తించారు. అయితే చోటు చేసుకున్న ఘటన ఆత్మహత్యే అన్నట్లుగా భావిస్తున్నారని పోలీసులు తెలిపారు. తదుపరి పూర్తి వివరాలు పూర్తి విచారణ అనంతరం తెలియాల్సి ఉంది.

# నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల ప్రజలకి కేసిఆర్ క్షమాపణ చెప్పాలి - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 :

నల్గొండ ప్రజలకు కెసిఆర్,. హరీష్ రావు, జగదీష్ రెడ్డి తీరని ద్రోహం చేసారని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.రెండు వేల కోట్లు ఇస్తే పూర్తి అయ్యే ప్రాజెక్టులకి కూడా పదేండ్లు ఒక్క రూపాయి ఇవ్వకుండా పక్కకి పెట్టారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు సమావేశంలో 811 టిఎంసీల కృష్ణా నీటిలో తెలంగాణకు 299 టిఎంసీలు.. ఆంధ్రప్రదేశ్ వాటా 512 టిఎంసీలు చొప్పున పంచుకోవాలని 18, 19, జూన్, 2015 రోజున జరిగిన సమావేశంలో ఒప్పందంపై సంతకం పెట్టిన విషయం వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు.మీ లిక్కర్ కేసులు మాఫీ చేయించుకోవడం కోసం నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల ప్రయోజనాలని ఫణంగా పెట్టారని అయన మండిపడ్డరు.కెసిఆర్ అనే వ్యక్తి 2 లక్షల మందితో నల్గొండ లో సభ పెట్టి కృష్ణా నది నీళ్ల గురించి మాట్లాడతానని స్టేట్మెంట్ ఇవ్వడం దారుణమని అయన అన్నారు.కృష్ణా ప్రాజెక్టు నీళ్ల కోసం తెలంగాణ రైతుల్ని ఆంధ్రా పోలీస్ లు కొడుతుంటే.. జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పిలిచి హైదరాబాద్ బిర్యానీ పెట్టి పంపించిన దుర్మార్గుడు కెసిఆర్ అని.తెలంగాణ సాగునీటీ ప్రాజెక్టులన్నీ జగన్ మనుషులకి ఇచ్చారని ఆయన ఆరోపించారు.ఇద్దరు కలిసి కుమ్మక్కై.. తెలంగాణని నిండా ముంచిన కెసిఆర్.. కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడు.తెలంగాణ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి అప్పగించింద్రని చెప్పడానికి కేసిఆర్ కి సిగ్గుండాలని మండిపడ్డరు.2015 నాడు నీ ఆఫీసర్లు సంతకాలు పెట్టిన పేపర్లు ఇంత బాజాప్తా కనిపిస్తుంటే తప్పుడు ఆరోపణలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు.మెమొచ్చి రెండు నెలలు పూర్తి కానేలేదు.. పదేండ్లు అధికారం వెలగబెట్టి చెయ్యాల్సిన తప్పుడు పనులన్నీ చేసి.దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులు కట్టకుండా ఎడారి చేసి.. ఉత్తర తెలంగాణ లో కట్టిన ప్రాజెక్టు లను కమిషన్లు దండుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టి కాంగ్రెస్ ని విమర్శించడం లో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు? మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు ఇప్పటికే నేర్రెలు బారాయని.. రేపో మాపో కూలిపోతాయాని అయన అన్నారు. ఇవన్నీ పక్కకి పెట్టి నల్గొండకి వచ్చి మీటింగ్ పెట్టి ఎం చేస్తావని ప్రశ్నించారు.. చావు తప్పి కన్ను లొట్టబోయినట్టు రెండు వేల మెజార్టీతో గెలిచిన సూర్యాపేట ఎమ్మెల్యే మా సిఎం మీద



మాట్లాడుతున్నడు.. నేను పదవి చేపట్టిన రెండు నెలల్లోనే ఎస్ఎల్బీసీ(%ూాదీజ%) టన్నెల్ పనులకు 1500 కోట్ల రూపాయల అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ చేయించాను.. ఏఎమ్మార్ మెయిన్ కెనాల్ పనుల కోసం 525 కోట్ల రూపాయల ప్రతిపాదనలని ఫైనాన్స్ కి పంపించా.. ఇతర కాలువల పనుల కోసం మరో 500 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు.డిండి ప్రాజెక్టు కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేను నిరంతరం పని చేస్తున్నామని అయన చెప్పారు. మేము జిల్లా మీద ప్రేమతో పని చేస్తున్నామని.. కెసిఆర్ కోసమే పని చేసిన మాజీ మంత్రి ఇవ్వాల మమ్మల్ని విమర్శించడం ఏంటని నీలదీశారు. జిల్లాలో ఒక్కటి మినహా అన్ని నియోజకవర్గాల్లో యాభై వేల పైచిలుకు మెజారిటీలతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా ఇంకా బిఆరెస్ నాయకులకి సిగ్గు రాలేదని ఆక్షేపించారు.రాబోయే రోజుల్లో నల్గొండ ప్రజలు రెండింటికి రెండు పార్లమెంట్ స్థానాల్లో బిఆర్ఎస్ కి డిపాజిట్లు లేకుండా చేస్తారని అయన అన్నారు.కృష్ణా నది వాటా గురించి బిఆర్ఎస్ నాయకుల మోసం ఆధారాలతో సహా స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఇంకా బుకాయించకుండా.. కేసుల నుంచి బయట పడేందుకు తెలంగాణ ప్రజల నీటి హక్కులని ఫణంగా పెట్టారని మండిపడ్డారు.



## టీఎస్పీఎస్సీ బోర్డు నిర్వహించిన ఏఈఈ పరీక్షలో మెరిట్ జాబితా అభ్యర్థులకు నియామక ప్రక్రియ చేపట్టాలి

### "టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందచేసిన అభ్యర్థులు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 :

గత టీఎస్పీఎస్సీ బోర్డు నిర్వహించిన అసిస్టెంట్ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ (AEE notification number 12/2022) పరీక్షలో మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులు తమ నియామక ప్రక్రియను త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఇటీవలే నూతన బోర్డును నియమించిందని త్వరలోనే ఉద్యోగ ప్రక్రియ ప్రారంభమౌతుందని ఆయన వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు నికిత, మేఘన, కార్తీక్, అభిలాష్, అస్లాం, గుర్వేష్, పవన్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్ష్మీనర్సింహ్మా గార్డెన్ లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల పార్లమెంట్ సన్నహాక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ శాసనసభ సభ్యులు కడియం శ్రీహరి మరియు టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి , బి.ఆర్ .ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లెపాటి సత్యనారాయణ , జిల్లా వైస్ పరిషత్ చైర్మన్ బిక్కు నాయక్ , ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మరియు జడ్పిటీసీలు, యమ్.పి.పి లు, కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు వివిధ మండలాల అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మాజీ సర్పంచులుయువజన విభాగం,విద్యార్థి విభాగం నాయకులు , కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద తెలంగాణ

### ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్ ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు మాట్లాడుతూ.. నిన్న మీడియా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ని అసభ్య పదజాలంతో దూషించడం సరైనది కాదు అని ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అసభ్యకర పదాలను వాడుతూ మాట్లాడిన తీరును మార్చుకోవాలని బేషరతుగా కేసీఆర్ కి క్షమాపణ చెప్పాలని లేకుంటే రానున్న రోజుల్లో తగిన మూల్యం తప్పదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

### "బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేత"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం నమిలె, గుండాల మండలం బండకొత్త పల్లి, వెల్మజాల గ్రామాలకు చెందిన ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా ఒకొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ముగ్గురుకి రూ.6 లక్షల చెక్కులను సోమవారం యాదగిరిగుట్ట లో అందజేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , మాజీ ప్రభుత్వ విప్ తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి , జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి , డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## సరైన నిర్ణయాలతో ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చును

మందమర్రి ఫిబ్రవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి ఏదైనా అనుకోని ప్రమాదం(విపత్తు) సంభవించినప్పుడు సరైన సమయంలో, సరైన నిర్ణయాలతో ప్రమాద తీవ్రతను చాలా వరకు తగ్గించవచ్చునని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డిఆర్ఎఫ్) 10వ బెటాలియన్ టీం కెప్టెన్ బిటెన్ సింగ్ తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో ఎన్డిఆర్ఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం బెటాలియన్ టీం కెప్టెన్ బిటెన్ సింగ్,15 మంది ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది పాఠశాల విద్యార్థులకు కొన్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా మనల్ని మనం కాపాడుకుంటూ, ఇతరులకు ఎలా సహాయం చేయాలని, ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలనే అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి జాడి పోచయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విపత్తుల అనగా తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు ఇలాంటివి సంభవించినప్పుడు మనల్ని మనం కాపాడుకోవడం తోపాటు మన చుట్టూ ఉన్నా వారని ఎలా కాపాడుకోవాలి, ఎటువంటి ప్రథమ చికిత్స చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది చక్కగా వివరించారన్నారు.విద్యార్థులను ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ, వారికి అర్థమయ్యే విధంగా ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది వివరించిన తీరు చాలా బాగుందని తెలిపారు.ఎదైనా అనుకొని ప్రమాదం జరిగినప్పుడు ఎవరు భయాందోళనలకు గురి కాకుండా, సమయస్ఫూర్తితో,సరైన జ్ఞానంతో, ధైర్యంగా ప్రమాదాన్ని ఎదుర్కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 5

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో సోమవారం రోజున నాళ్ళ అండమ్మ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి ఉపేందర్ రెడ్డి పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారి కుమారుడు రంగయ్యకి 5,000/వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బొక్క బుచ్చిరెడ్డి,గూడూరు వెంకటరెడ్డి,కొండే కిష్టయ్య,మంగ జగన్ మాజీ ఉపసర్పంచ్ కాటేపల్లి ఉపేందర్,మంగ బాలయ్య,లక్ష్మీ నారాయణ,జెట్ట యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కురెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జోగు ముత్తయ్య గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు వారి కుటుంబానికి ఎస్సీ కాలనీ యువకులు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల మత్స్యగిరి,కురెళ్ళ నాగయ్య, కురేళ్ళ రవి, కురెళ్ల మత్స్యగిరి,కొమ్ము గణేష్, కొమ్ము మత్స్యగిరి, ఉప్పల సాయి,రాంపక ఉపేందర్, యెల్లంకి శంకర్, గడ్డం శివాజీ,ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన టిఆర్ఎస్ శ్రేణులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5:-( వార్త మిర్రర్) కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్ట్ లను కేఆర్ఎంబికి అప్పగించి తెలంగాణకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగాసోమవారం సాయంత్రం నందిపహాడ్ చౌ రాస్తా వద్ద మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆద్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి రేవంత్ రెడ్డి డౌన్-డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ కార్యదర్శి ఏం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన ప్రముఖ సంఘ సేవకులు మామిడాల సంతోష్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5. సేవారత్న నేషనల్ అవార్డు - 2024 సంవత్సరానికి గాను ప్రముఖ సంఘసేవకులు, మాజి సైనికులు మామిడాల సంతోష్ రెడ్డి ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీవారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ... ఎస్సీఎస్టి,బిసి, అండ్ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదిన ఆంధ్రప్రదేశ్ లో ని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్అండియాలోని 6 రాష్ట్రాలైనా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేశారు.ఈ అవార్డ్ లెటర్ అందజేసిన వారిలో బి ఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు పాల్గొన్నారు.



## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 5యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన నాళ్ళ రంగయ్య తల్లి నాళ్ళ అండమ్మ ఆదివారం రోజున సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈవిషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ బిజెపి పూర్వ అభ్యర్థి పి.వి శ్యామ్ సుందర్ రావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ10,000/వేలరూపాయలు ఆర్థిక సహాయం బీజేపీ గ్రామ శాఖ అద్యక్షులు మంగ జగన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరిడోగిపర్థీ సంతోష్,మారోజు అనిల్ కుమార్,గుమ్మి సాయి రెడ్డి,మురళి, మోహన్ రెడ్డి,మంగ బాలయ్య,మహేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ఎన్నికలలో గెలుపు సాధిస్తాం మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5:-రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రులు చేతకాని వారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తేవ్రంగా దుర్భాషలాడారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నందిపాడులోని టీఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ పెట్టి ఒక్క రోజు సిఎం రేవంత్, తర్వాత 3 రోజులు మంత్రులు దరఖాస్తులు, ఇప్పుడు అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆయన ఏద్దేవా చేశారు. ప్రజాదర్బార్ సిఎం రేవంత్ పారిపోయారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే అమలు చేస్తామంటున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ను బొంద పెడ్తామని ప్రగల్బాలు పలికే రేవంత్ కాంగ్రెస్ నె బొంద పెడ్తామని ప్రశాంత్ రెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ మిత్రపక్షాలు ఇండియా చోడో చేస్తున్నారని, కాంగ్రెస్ కు 40 సీట్లు కూడ రావని బెంగాల్ సిఎం అన్నారని వ్యంగ్యంగా అన్నారు. 70 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చేసి దేశంలోనే నెంబర్ ఒన్ గా తెలంగాణ రాష్ట్రన్ని నిలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వం విజయం సాధించ్చిందని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ గెలిస్తే ప్రస్తుత ఎంపీలా సమస్యలు, కెఆర్ఎంబి సాగర్ డ్యాం అప్పగింతపై అడిగారని ఎంపిలను గెలిపిస్తే తెలంగాణ సమస్యల ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, కె. భూపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు మొహ్సిన్ అలీ, జిల్లా రైతు బంధు సమితి మాజీ అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, అంగోతు హాతీరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## విద్యాభివృద్ధికి కార్మెల్ పెద్దపీట

మందమర్రి ఫిబ్రవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి కోల్ బెల్ట్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కార్మెల్ విద్యాసంస్థ పెద్దపీట వేస్తుందని,కార్మెల్ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగారని కార్మెల్ పాఠశాల కరస్పాంటెడ్ జెవిఆర్ రెక్స్ తెలిపారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 6న పాఠశాల 60వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్రమంత్రి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ దనసరి అనసూర్య (సీతక్క) తో పాటు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు, అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి కారకులైన ఫాదర్ థామస్ విలియం తోపాటు పలువురు బిషప్ లు హాజరవుతున్నారన్నారు. 1963లో స్థానిక ప్రజల సహకారంతో నిర్మాణమైన పాఠశాల నేడు అంచెలంచలుగా ఎదిగి, 60 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ఏకైక లక్ష్యంగా, క్రమశిక్షణతో నాణ్యమైన విద్యాబోధన అందించడంలో కార్మెల్ యాజమాన్యం ముందుందని, పాఠశాల ఈ స్థాయికి చేరుకోవడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందించిన సహకారం, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వల్ల సాధ్యమైందని వివరించారు. ఫీజుల కంటే విద్య ప్రమాణాలకు కార్మెల్ యాజమాన్యం ప్రాధాన్య ఇస్తుందని, పాఠశాల అధ్యాపకులు అంకితభావంతో పనిచేయడంతో అద్భుత ఫలితాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అన్ని సౌకర్యాలతో పాఠశాల ఆధునికరించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జూనియర్ కళాశాలను సైతం ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్య బోధన అందిస్తూ, ఉన్నత విద్య వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం మరువలేనిదన్నారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు,వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన డీసీఎం ప్రమాదంలో ఒకరు మృతి

వార్త మిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 5



యాచారం మండల పరిధిలోని గున్ గల్ కృష్ణరిజర్వాయర్ వద్ద ఆర్టీసీ బస్సును డీసీఎం ఢీ కొట్టగా ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సీఐ సైదయ్య తెలిపినవివరాల ప్రకారం దేవరకొండ డిపోకు చెందిన మాల్ వైపు వస్తున్న ఆర్టీసీబస్సులో ప్రయాణిస్తున్న ప్రకాశం జిల్లా కీసనపల్లి,గ్రామానికి చెందిన యేసు దానయ్య (37) వాంతికిరావడంతో తల బయట పెట్టగా ఇబ్రహీంపట్నం వైపు డీసీఎం డ్రైవర్ అతివేగంగా వెళుతూ కుడి వైపు నుండి ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొనడంతో యేసు దానయ్య,తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలియగానే సంఘటన స్థలానికి యాచారం పోలీసులు చేరుకుని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుసీఐ సైదయ్య తెలిపారు.



## ఓయూ చీఫ్ వార్డెన్ డా.కొర్రేముల శ్రీనివాస్ కు శు భాకాంక్షలు తెలిపిన ఎంఎస్ ఎఫ్ ...టిఎస్ బృందం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5... గత నాలుగు ఏళ్లుగా ఓయూలో విద్యార్థుల హాస్టళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ చీఫ్ వార్డెన్ గా ఉత్తమమైన పరిపాలనను అందిస్తున్నందుకు డా.శ్రీనివాస్ గారి పరిపాలన కాలాన్ని ఒక సంవత్సరం పాటు పొడిగించిన సందర్భంగా ఎమ్మెస్ఎఫ్ ఓయు అధ్యక్షులు యల్.నాగరాజు ఆధ్వర్యంలో డా. కొర్రెముల శ్రీనివాస్ ను ఎమ్మెస్ ఎఫ్ ....టి ఎస్ బృందం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకట్ మాదిగ,సీనియర్ నాయకులు వెంకటిగళ్ళ వెంకటేష్ మాదిగ,జిల్లా వెంకటేష్ మాదిగ,బోయ ప్రవీణ్ మాదిగ,హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంపటి శ్రీకాంత్, ఓయు వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలిపాక కిరణ్,భగత్ సింగ్,శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ ,పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలి -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాష

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05

చౌటుప్పల మున్సిపల్ కార్మికులు ఈనెల 16న జరిగే సమ్మెను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమకు ఉన్నటువంటి సమస్యలను మున్సిపల్ చైర్మన్ తో విన్నవించడం జరిగిందని అన్నారు. కార్మికులు అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కనీస వేతనం అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారన్నారు. ఇకనైనా నూతన ప్రభుత్వం కనీస వేతనం అమలు చేసి కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించడంతోపాటు బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, నరసింహ ,అన్నపూర్ణ, శ్రీలత ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## శివ స్వాములకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం ఎస్ ఎస్ ఆర్ వై బిల్డర్స్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో శివదీక్ష స్వాములకు ఎస్ ఎస్ ఆర్ వై బిల్డర్స్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివదాములకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు సుబ్రహ్మణ్యం సురేందర్ బాబు. రాములు గౌడ్, యాకోబు, గురు స్వాములు ఆదిమూలం శంకర్, బండి స్వామి, శ్రీమన్నారాయణ, కుక్కల నరసింహ, రాజు, సాయి, సదానంద్, నరసింహ, గజేందర్, విగ్నేష్, మధు, అర్చకులు సంతోష్ కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ మాత, శివ స్వాములు పాల్గొన్నారు.



## శివాలయంలో శివ స్వాములకు అన్నదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో సోమవారం శివదీక్ష స్వాములకు బి.యన్.రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివదాములకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు సుబ్రహ్మణ్యం సురేందర్ బాబు. రాములు గౌడ్, యాకోబు, గురు స్వాములు ఆదిమూలం శంకర్, బండి స్వామి, శ్రీమన్నారాయణ, కుక్కల నరసింహ, రాజు, సాయి, సదానంద్, నరసింహ, గజేందర్, విగ్నేష్, మధు, అర్చకులు సంతోష్ కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ మాత, శివ స్వాములు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో పంతంగి గ్రామ మాజీ సర్పంచ్ సన్మానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05

చౌటుప్పల్ మండలం గ్రామం పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం గారు సర్పంచ్ గా 5 సంవత్సరాలుగా సేవలు చేయడం జరిగింది.పదవి విరమణ పోందినా సందర్భంగా చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గోని మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం గారిని శాలవతో సన్మానించాడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆనాటి కాలంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి జేఏసీ ఉధ్యామం లో అనేక పోరాటాలు చేసినా వ్యక్తి. సత్యం అని కోనియాడారు. అలాగేపంతంగి గ్రామంలో ఒక దళిత బహూజన బిడ్డగా వార్డ్ మెంబర్,నుంచి ఎంపిటిసి, గ్రామ సర్పంచ్ గా ప్రజల చేత ఏన్నుకోబడి గ్రామనికి అనేక సేవాలంచినా ఘనత బారాజు సత్యం అని కోనియాడారు భవిష్యత్ లో బాతరాజు సత్యం మరిన్ని పదవులు అదిరోహించాలని.అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కూమార్.మన్స్ పల్ ప్రధాన కార్యదర్శి బోదుల లింగస్వామి. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బర్రే సుధాకర్ లు పాల్గొన్నారు.



## మహాదేవ స్వామి ఆలయ అధ్యక్షులుగా పిట్టల నరేష్

:కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 5

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో గల అతి పురాతన ప్రసిద్ధిగాంచిన మహాదేవ స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల శాసన సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు కమిటీలో అధ్యక్షులుగా పిట్టల నరేష్ ఉపాధ్యక్షులుగా పాలెపు పెద్దరాజం పిట్టల లింగం బోయిని రవీందర్ ప్రధాన కార్యదర్శి గెల్లె శ్రీనివాస్ లతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ సమక్షం లో ప్రమాణ స్వీకారం చేశారు ఆలయాల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని ధర్మాన్ని రక్షించుటకు సనాతన మార్గం లో లోక కళ్యాణం కోసం పూజలు హెూమాలు చేయాలని ఆయన అన్నారు. దేవాలయ సలహాదారులుగా డాక్టర్ వేముల ప్రభాకర్,మంచాల జగన్,బండి మహాదేవ్,రాచమడుగు శ్రీనివాస్ రావు,ఆకుల మల్లికార్జున్ జంబర్తి రమేష్ నియమించారు ఈ కార్యక్రమంలో బిఅరెస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్ గడ్డం మధు భూమరెడ్డి బెజ్జరపు రాజు యాటమ్ అరుణ్ గట్లనరేశ్ భక్తులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ కాసులు పనిచేసిన లేబర్ కు తిప్పలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 05చౌటుప్పల్ మండలం మందల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సైమండ్ లాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్, యూపీ నుంచి లేబర్ తీసుకొచ్చి కృష్ణమోహన్ కాంట్రాక్టర్150 మంది పనిచేయడం జరుగుతుంది.వాళ్లకు 12 గంటలు డ్యూటీలకు తక్కువ చార్జీ ఇస్తూ వెట్టి చాకిరి చేపించడం జరుగుతుంది.కాంట్రాక్టర్కు కాసులు పనిచేసే వాళ్లకు తిప్పలు కనీస సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి తీసుకువచ్చి ఇక్కడ ఉండడానికి రేకుల షెడ్ లో ఉంచడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత పాటించడం లేదు. ఎక్కడపడితే అక్కడ తిన్న అన్నం పడేయడం వల్ల దోమలు ఈగలు మధ్యన బిచ్చబిక్కుమంటూ లేబర్ బతకడం జరుగుతుంది. స్థానం చేసే ట్యాంకులు కూడా పరిశుభ్రత పాటించడం లేదు. ఇలా ఉంటే డెంగ్యూ జ్వరం గానీ టైఫాయిడ్ గానీ రోగాల బారిన పడే అవకాశం ఉందనిఅన్నారు. అటు సైడ్ స్థానికులు తెలిపారు.



## చెస్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ,ఫిబ్రవరి :-5 (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణానికి చెందిన బాల, బాలికలు ఇటీవల సూర్యాపేటలో జరిగిన జిల్లాస్థాయి చెస్ క్రీడలలో వివిధ విభాగాలలో గెలుపొంది పతాకాలు సాధించారు. ఈ విద్యార్థులు సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. చెస్ క్రీడలో మరింత రాణించి పేరు తీసుకురావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్, చెస్ కోచ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ జాతీయ కార్యవర్గ సభ్యుడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా బట్టు తుళ నాయక్ నియామకం



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 5నా మీద ఉన్న నమ్మకం తో నియమించిన త్రిసభ్య కమిటీ జాతీయ కార్యవర్గ ఛైర్మెన్ మరియు ఫౌండర్అయినటువంటి కంచర్ల సురేష్ కి మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు అందరికీ నమస్కారములు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కోదాడప్రక్కన, చిలుకూరు మండలం,జానకినగర్ గ్రామంలో గల కాళికా దేవి అమ్మవారి దేవాలయం లో దర్శన అనంతరము ఒక నెల రోజుల వ్యధిలోనే హైద్రాబాద్లో రాష్ట్ర కార్యాలయం ప్రారంభం కానున్నట్టు భట్టు సంతోష్ తోళ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు,అవినీతి లేనివిధంగా,అసమానత రహిత సమాజం కోసం పాటు పడతామని తెలిపారు.



## మంచాల సీఐ బబ్యానాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 5

మంచాల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ బబ్యా నాయక్ ను మర్యాద పూర్వకంగాకలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, ఎస్ టి సెల్ మండల నాయకుడునేనావత్ శ్రీనివాస్ నాయక్. ఈ సందర్భంగా మాధగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన మంచాల మండల సిఐ బాబ్యా నాయక్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మంచాల మండలంలో శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. పోలీస్ అధికారులకు, మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎల్లవేళలా ఫ్రెండ్లీ పోలీసింగ్ కు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోసపావట్ పాండు నాయక్,జాటోత్ శ్రీనివాస్ నాయక్,జాటోత్ లచ్చి రామ్ నాయక్తదితరులు పాల్గొన్నారు.




## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి


చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 5 కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వతీక సమ్మెను గ్రామీణ భారత్ బందులో ప్రజలు కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉడుగుండ్ల రాములు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి సర్దార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లు పరం చేస్తుందని, ప్రభుత్వ సంస్థల్లో 100% వాటాలు తెగ నమ్ముతున్నదని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ఎన్ ఎం సి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటుపరం చేస్తుందని ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ విధులను ప్రవేట్ ఇన్సూరెన్స్ మాన్యువల్ ఫండ్ సంస్థకు కట్ట పెడుతుందని, సింగరేణిలో నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. భారత రాజ్యాంగంలో పొందపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకొస్తుందని అన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కూరగాయల బిల్లులు ఇవ్వాలని, బహిరంగ మార్కెట్లో కోడిగుడ్ల ధర 7:30 ఉండగా ప్రభుత్వం కార్మికులకు ఐదు రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. దీంతో ఒక్కొక్క కార్మికులపై నెలకు 2000 నుండి 3000 వరకు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూరగాయల బిల్లులను పెంచాలని ప్రతినెల 5వ తేదీ లోపు మెస్ ఛార్జీలు, జీతాలు చెల్లించాలని చేశారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

### మాజీ సర్పంచ్ వకుడావత్ రాజ్ కుమార్



దేవరకొండ ఫిబ్రవరి 05 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పాత్లావత్ తండా (పీ) మాజీ సర్పంచ్ వకుడావత్ రాజ్ కుమార్ కోరారు. సోమవారం నాడు ఆయన వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూత్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు అర్హులని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన వారు స్థానికులై ఉంటే దరఖాస్తులను ఆర్డీఓ లేదా తాసీల్దార్ కార్యాలయాల్లో స్వయంగా లేదా %ఎవశీవశ్రీఖఅస్త్రుఖఐ.అఱఎ.అఱ%లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఫిబ్రవరి 6వరకు స్వీకరించి ఫిబ్రవరి 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు ఆయన తెలిపారు.



## టీపీసీసీఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం

### ధరణి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

నల్లగొండ వార్తా మిర్రర్:తెలంగాణ ధరణి టెక్నికల్ స్టాఫ్ చెందిన ఉద్యోగులు సమస్యలని పరిష్కరించాలని కోరుతూ టీపీసీసీఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం టిపిసిసి ఇన్సూరెన్స్ విభాగం ఛైర్మన్ మల్లాది పవన్ కి, ధరణి కమిటీ మెంబర్ కోదండ రెడ్డి లకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధరణి టెక్నికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమస్యల పరిష్కారానికి ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఓ ఎస్ డి అజిత్ రెడ్డి లకు పంపించారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ధరణి టెక్నికల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

### తెలంగాణ శ్రీశైలంగా పేరుపొందిన

### చెర్వుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాల రివ్యూ సమావేశంలో

ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కెట్పల్లి వార్త మిర్రర్:

నార్కెట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి., అనంతరం ఈనెల 14 నుండి 21 వరకు అత్యంత వైభవంగా జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల రివ్యూ మీటింగ్ లో నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహోత్సవములకు తెలంగాణ రాష్ట్రం నుండి నలుమూలలుగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాలొన్ని ఈ బ్రహోత్సవములను విజయం చేయాలి గుట్ట పైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# శాంతిగూడెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన సర్పంచ్ ఇందిరా-భాస్కర్ రెడ్డి

### గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన సర్పంచ్

### శాంతిగూడెం గ్రామానికి రోడ్డు మార్గం కలను సహకారం చేసిన సర్పంచ్:

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



డిండి ఫిబ్రవరి 05 వార్త మిర్రర్ :గడచిన ఐదు సంవత్సరాలలో గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన చింతలా పూడి ఇందిరా భాస్కర్ రెడ్డి గత 40 సంవత్సరాలుగా శాంతి గూడెం గ్రామానికి రోడ్డు మార్గాన్ని వేయించడం వారికే సాధ్యమైందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.. డిండి మండలం శాంతిగూడెం గ్రామంలో సోమవారం నాడు గ్రామ సర్పంచ్ చింతలపూడి ఇందిరా భాస్కర్ రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా శాంతిగూడెం గ్రామానికి సర్పంచి చింతలపూడి ఇందిరా భాస్కర్ రెడ్డిని గ్రామస్తులు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే బాలు నాయ క్ శాలువాతో సత్కరించి మెమొంటోని అందజేశారు. అనంతరం వారికి వారి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతి గూడెం గ్రామం ఉమ్మడి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు ఒకే ఒక కోరిక గ్రామానికి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని చాలా సందర్భాలుగా చాలామంది నాయకులను కోరిన ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం శాంతి గూడెం గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డాక గ్రామ సర్పంచిగా చింతలపూడి ఇందిరా భాస్కర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన కొద్ది కాలంలోనే గ్రామంలో చాలా మార్పులు వచ్చాయని ఆయన అన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి సౌకర్యం, విద్యుత్, వ్యవసాయదారులకు తమ పంట పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్ల నిర్మాణం పనులు చాలా వేగవంతంగా పూర్తి చేశారని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం గడచిన 40 సంవత్సరాలుగా ఏ నాయకుడు ఎవరు పట్టించుకోలేదని సర్పంచ్ ఇందిరా భాస్కర్ రెడ్డి గత ప్రభుత్వాల కల్లబొల్లి మాటలతో విసుగుచెందారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డాక వెంటనే గ్రామానికి ఎన్నో సంవత్సరాల కలను తీరుస్తూ గ్రామ రహదారికి శంకుస్థాపన చేసి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో సర్పంచ్ గా పనిచేసే గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిషలు కష్టపడి గ్రామ ప్రజల ఎటువంటి అసౌకర్యం కలగకుండా అనునిత్యం వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలకు కృషి చేస్తూ ఉన్నారని ఆయన తెలిపారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాల కాలం పూర్తవడంతో ఈరోజు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని గ్రామ ప్రజలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని వారు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ చింతలపూడి ఇందిరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టి అనునిత్యం గ్రామాభివృద్ధి కోసమే గ్రామపంచామని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెల్లామని వారన్నారు.ఉమ్మడి గ్రామపంచాయతీలో శాంతిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడ లేవని ఆమె అన్నారు. శాంతిగూడెం గ్రామాన్ని ఎప్పుడు ఏ కోసారం పట్టించుకోలేదని గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువద్దంగా శాంతిగూడెం గ్రామం ఉందని ఆమె అన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో గ్రామంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆమె తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని శాంతిపురం గ్రామాన్ని సర్పంచ్ గా ఉన్నా లేకపోయినా ఇంకా అభివృద్ధి పదంలో నడపడానికి తన సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. ప్రజాపారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తప్పకుండా ప్రజలకు చెందుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి,పుల్లారావు, పిచ్చయ్య ప్రసాద్,చిన్నపురెడ్డి, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..




## నల్లగొండ జిల్లా లో ఈ నెల 10,11 న జరిగే బాలికల కన్వెన్షన్ ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు నేనావత్ ఉమా

దేవరకొండ ఫిబ్రవరి 05 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) లో నల్గొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర బాలికల కన్వేక్షన్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సభ్యురాలు నేనావత్ ఉమాలి మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థినీలపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాలలో విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అంటే మహిళలకు విద్యార్థులకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో స్త్రీలు బయట తిరగలేని పరిస్థితుల్లో ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్నాయి తప్ప విద్యార్థులు మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నాయి. 75ఏళ్ళ స్వాతంత్ర భారతంలో మహిళలు ఇప్పటికీ వంటింటి కుందేలుగానే మిగిలిపోతున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు యూనివర్సిటీల సబ్ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మంది ఈ కన్వెన్షన్ కు హాజరవుతున్నారని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర గల్స్ కన్వెన్షన్ కు అఖిలభారత బాలికల కన్వీనర్ దిప్తితాదార్ హాజరు అవుతారు. ఈ కన్వెన్షన్ లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల లో విద్యార్థిని ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక చట్టాల పైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించడం కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వేక్షన్ కు నల్లగొండ పట్టణం వేదిక కానుందని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వేక్షన్ కు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగవెంకటేష్ బాలికల నాయకురాలు సరస్వతి, అనిత, అఖిల,ది వ్య,మంజుల, సుప్రియ శ్రావణి, అనూష, నందిని, హసీనా,శారదా సానియా,అనుష,నిర్మల,రాజేశ్వరి నికిత, ప్రవళిక, అశ్విని తదితరులు పాల్గొన్నారు...




## నూతన ఎస్సై మహేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

వంగూరు, వార్త మిర్రర్ :వంగూరు మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్సై మహేందర్ ని డిండి,చింతపల్లి నిజాంబాద్,కాంగ్రెస్ నాయకులు.. వంగూరు మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రామచంద్రం, యాదగిరి, శేఖర్, సాలయ్య,టిల్లు,తిరుపతయ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.

## బాల్క సుమన్ సంస్కారం ఏంటో అర్ధమైంది

### సిఎంకు క్షమాపణ చెప్పకపోతే ఉతికి ఆరేస్తాం



చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడుపల్లి పెంటా రెడ్డిచేవెళ్ల: ఫిబ్రవరి 05: (వార్త మిర్రర్ న్యూస్): ముఖ్యమంత్రిని అలా చెప్పు చూపించి మాట్లడటంతోనే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సంస్కారం ఏంటో అర్థం అవుతుందని గూడుపల్లి పెంటా రెడ్డి ఫైర్ అయ్యారు. అలా మాట్లాడటం తగదు అని చెబుతూనే మీరే నోరు పారేసుకుంటారా.. మీ పార్టీ వాళ్ల నీతులు మీకే వంట పట్టవా అని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు నేర్పిన కుసంస్కారమే తెలంగాణ రాజకీయాల్లో కొనసాగుతోందని, మీరు మాట్లాడితే నీతి, మరొకరు మట్లాడితే భూతు అవుతుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత అహంకారం ఉండటం వల్లే ప్రజలు పక్కకి పెట్టారని, అది గుర్తుంచుకొని మసులుకోవాలని అన్నారు. బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఉతికి ఆరేస్తమనిహెచ్చరించారు.



## అభివృద్ధి ధ్యేయంగా పనులు కొనసాగించాలి - మున్సిపల్ ఛైర్మన్


చిట్యాల వార్తా మిర్రర్:మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని11 వ వార్డు లో పర్యటించి, జరుగుతున్న డ్రైనేజీ పనులను ఛైర్మన్ వెంకటరెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని పనులలో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ కి సూచించారు. చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి శెపూరి యాదయ్య, జిట్ట చంద్రకాంత్, రేముడాల మధు, బొబ్బలి రామ్ రెడ్డి, దేశపాక రాజేష్, ముప్పా ముత్తిరెడ్డి, పోకల యేసు, చోల్లేటి శ్రీకాంత్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## యూట్యూబ్ సంచలన సింగర్ రాముకు ఘనంగా సత్కారం

దేవరకొండ ఫిబ్రవరి 05 వార్త మిర్రర్::::దేవరకొండ ఎస్బిఐ శాఖ నందు యూట్యూబ్ సంచలన సింగర్ రాము హజరయ్యారు.వారిని దేవరకొండ ఎస్బిఐ ఏజీఎం సన్యాసిరాజు, ఎన్.వి.టి సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించి అభినందించినారు.ఈ సందర్భంగా నల్గొండ (ఏఓ) ఓబీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి. టి.మాట్లాడుతూ ఇంత గొప్ప సింగర్ బ్రాంచ్ కి రావడం చాలా గర్వకారణంగా ఉందని వారిని సత్కరించుకోవడం చాలా సంతోషకరమని, యూట్యూబ్ లో సంచలనం సృష్టిస్తున్న రామలక్ష్మణులని అభినందించారు. వారి యొక్క పాట ఒక అమృతమని, భారీ మెలోడీ సాంగ్స్ ఎంతోమంది యువతని ఉర్రుతలు ఊగిస్తున్నాయని, రాళ్లను సైతం కరిగించే శక్తి ఒక పాటకే ఉంటుందని,అలాంటి గాయకులని గౌరవించుకోవడం చాలా సంతోషకరమని వారు అన్నారు. ముందు ముందు ఇంకా ఉన్నత స్థాయిలో ఎదగాలని, మంచి మంచి సినిమా సాంగ్స్ పాడాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, చింతపల్లి మేనేజర్ రామాంజనేయులు, గోపాల్ సీనయ్య, వెంకట్ ,శ్రీధర్, వెంకన్న, కలమ్మ ,మల్లేష్ ,రాజ్ కుమార్ ,ప్రవీణ్, శ్రీకాంత్, మహేందర్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..! ఎల్ఐసీ రికార్డు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో మొదలైన మార్కెట్లు ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. దీంతో ప్రారంభంలో వచ్చిన లాభాలు ఆవిరయ్యాయి. ఉదయం సెనెక్స్ 72,269.12 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత కొంత సేపు లాభాల్లో కొనసాగిన సెన్సెక్స్ అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 71,602.14 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 72,385.93 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 354.21 పాయింట్లు పతనమై 71,731.42 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.10 పాయింట్లు తగ్గి.. 21,771.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,528 షేర్లు పురోగమించగా.. 1,858 షేర్లు పతనమయ్యాయి. 103 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో టాప్ లూజర్స్లో యూపీఎల్, భారతీ ఎయిర్టెల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్డీఎఫ్సీ లైఫ్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. టాటా మోటార్స్, కోల్ ఇండియా, బీపీసీఎల్, సన్ ఫార్మా, సిప్లా లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎఫ్ఎంసీజీ 0.3–0.9 శాతం వరకు తగ్గాయి. ఆటో, ఫార్మా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ ఒక్కొక్క శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు ఫ్లాట్గా ముగిశాయి. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ రంగ జీవిత సంస్థ సోమవారం కొత్త మైలురాయిని అందుకున్నది. పబ్లిక్ ఇష్యూ అనంతరం ఎల్ఐసీ షేరు తొలిసారిగా రూ.1000 మార్క్ను అందుకున్నది. ఓ దశలో 8.8శాతం పెరిగి రూ.1,028 గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద స్థిరపడింది.



# సెప్టెంబర్‌లో గేమ్‌ఛేంజర్

రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? అనేది మొన్నటివరకూ మిలియన్ డాలర్ల ప్రశ్న. కనీసం ట్రైలర్ అయినా విడుదల చేస్తే బావుండని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మొన్నామధ్య పాట విడుదల చేయనున్నట్టు వార్తలొచ్చాయి. మళ్లీ ఏమైందో ఏమో.. చడీచప్పుడూ లేదు. ఎట్టకేలకు 'గేమ్‌ఛేంజర్' సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ను నిర్మాత దిల్‌రాజు రివీల్ చేశారు. ఆయన 'సలార్' సినిమా చూసి వస్తూ, మెగా అభిమానులకు చిక్కారు.వారు అడగడంతో 'గేమ్‌ఛేంజర్'ని వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేయనున్నట్టు ఆయన తెలియజేశారు. మెగా అభిమానులకు ఇది పెద్ద శుభవార్తే. రామ్‌చరణ్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్‌ఛేంజర్'. దక్షిణాది దిగ్దర్శకుడు శంకర్ సామాజిక అంశాల సమాహారంగా, వాణిజ్యఅంశాల మేలుకలయికగా 'గేమ్ ఛేంజర్' సినిమాను రూపొందిస్తున్నారు. రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ, అంజలి కథానాయికలు. ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సునీల్ కీలక పాత్రధారులు.



# అవన్నీ హింసను ప్రేరేపిస్తున్నాయని అనగలమా?

'సినిమా ఎలా ఉంటుందో ట్రైలర్, టీజర్ చెబుతున్నాయి. నచ్చిన జానర్‌ని ఎంచుకొని జనాలు సినిమాలు చూస్తున్నారు. ఇక్కడ ఎవరి అభిరుచి వారిది. మాస్ సినిమాలు ఎక్కువ మందికి ఇష్టం. కాబట్టి ఆ తరహా సినిమాలు ఆడుతున్నాయి. అంతేతప్ప సినిమాలు జనాల మైండ్‌సెట్‌ని మార్చడంలేదు. మాస్ సినిమాలు చూడటం హింసను ప్రేరేపించడం కాదు. మాస్ సినిమాలు హింసను ప్రేరేపించవు' అని శ్రుతిహాసన్ అంటున్నది. ఆమె నటించిన 'సలార్' సినిమా వసూళ్లలో దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో సినిమాపై వస్తున్న నెగెటివ్ కామెంట్లకు ఆమె సమాధానమిచ్చింది. 'ఏది చూడాలో.. ఏది వినాలో జనాలకు తెలుసు. ఎవరికి నచ్చినవి వాళ్లు చూస్తారు. 'సలార్' అందరికీ నచ్చుతుంది. అందుకే చూస్తున్నారు. చూసిన ప్రతి ఒక్కరూ బయటకొచ్చి ప్రభాస్‌లా ఫైట్స్ చేయరు కదా. ఆ మాటకొస్తే మన పురాణాల్లోనే హింస ఉంది. అవన్నీ హింసను ప్రేరేపిస్తున్నాయని అనగలమా?' అంటూ ప్రశ్నించింది శ్రుతిహాసన్. ఈ ఏడాది ఆమె నటించిన వాల్తేరువీరయ్య, వీరసింహారెడ్డి, సలార్ సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఈ ఏడాది మూడు హిట్స్ అందుకున్న ఏకైక హీరోయిన్ శ్రుతిహాసన్ కావడం విశేషం.



# 1940 నేపథ్యంలో..

ధనుష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకుడు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్ నిర్మాతలు. ధనుష్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గురువారం ఈ చిత్రంలోని 'క్రీనీడలే..'అంటూ సాగే రెండో పాటను విడుదల చేశారు. జీవీ ప్రకాష్ స్వరపరచిన ఈ పాటకు రాకేందుమౌళి సాహిత్యాన్ని అందించారు. జావేద్ అలీ ఆలపించారు. ఈ పాటలో ధనుష్, ప్రియాంక అరుళ్ మోహన్ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. '1930-40 నేపథ్యంలో పీరియాడిక్ ఫిల్మ్‌గా తెరకెక్కిస్తున్నాం. టీజర్‌కు జాతీయ స్థాయిలో పేరొచ్చింది. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ నుని, నిర్మాణ సంస్థ: సత్యజ్యోతి ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: అరుణ్ మాథేశ్వరన్.



# షారుక్ హ్యాట్రిక్

బాలీవుడ్‌లో ఈ ఏడాది భారీగా అచ్చొచ్చిన నటుడు ఎవరని అడిగితే షారుక్ ఖాన్ పేరే వినిపిస్తుంది. కొన్నాళ్లుగా సరైన హిట్ లేక సతమతమవుతున్న కింగ్ ఖాన్ 2023లో హ్యాట్రిక్ విక్టరీ సొంతం చేసుకున్నాడు. 'పఠాన్', 'జవాన్' చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాశాయి. తాజాగా విడుదలైన 'డంకీ' కూడా సూపర్ హిట్ కావడంతో షారుఖ్ అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 25న విడుదలైన 'పఠాన్' వరల్డ్ వైడ్‌గా సుమారు రూ.1,065 కోట్లు రాబట్టింది. సెప్టెంబర్ 7న విడుదలైన 'జవాన్' సినిమా 'పఠాన్'ను మించి కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1,150 కోట్లు వసూలు చేసింది. ఈ నెల విడుదలైన 'డంకీ' కూడా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని షారుఖ్‌కు హ్యాట్రిక్ విక్టరీని కట్టబెట్టింది. ఈ సినిమా కూడా వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని సినీపండితుల విశ్లేషణ. 'సలార్' సినిమా విడుదలతో 'డంకీ' కలెక్షన్లు కొంత తగ్గినా.. వెయ్యి కోట్లు గ్యారెంటీ అని చెబుతున్నారు.



# హాలీవుడ్ నటులతో కన్నప్ప

మంచు విష్ణు నిర్మిస్తూ.. నటిస్తున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'. మహాపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా ముఖేష్‌కుమార్‌సింగ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ప్రభాస్ ప్రత్యేకపాత్రలు పోషిస్తుండటం విశేషం. న్యూజిల్యాండ్‌లో 90రోజుల పాటు జరిగిన చిత్రీకరణతో తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ సందర్భంగా నిర్మాత, నటుడు డా.మోహన్‌బాబు తన ఎక్స్(ట్విటర్) ద్వారా షెడ్యూల్ విశేషాలు తెలిపారు. 'న్యూజిలాండ్‌లో తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ చిత్రంలో 600 మంది హాలీవుడ్ నటులు కూడా నటించారు. థాయిలాండ్, న్యూజిలాండ్‌కు చెందిన సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. 90రోజుల పాటు అద్భుతమైన లొకేషన్స్‌లో ఆ పరమేశ్వరుడు, షిర్డీసాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్విజయంగా తొలి షెడ్యూల్‌ని పూర్తి చేసుకొని మన దేశానికి తిరిగి వస్తున్నాం' అని ప్రకటించారు మోహన్‌బాబు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038